manavishwam.com

# మన విశ్వం

VOICE OF THE PEOPLE-POWER OF TRUTH

తెలుగు వార్తా దినపత్రిక MANAVISHWAM TELUGU DAILY

మన నిర్ణయాలు మన చేతిలో
ఉన్నప్పుడే మనకు విలువ.
ఎప్పుడైతే పక్క వారిపై ఆధారపడతామో
అప్పుడే మన పై గౌరవం
సన్నగిల్లుతుంది..

వరంగల్ | సంపుటి : 01 | సంచిక : 41 | మంగళవారం, జూలై 28 2026 | పేజీలు - 8 | వెల : 5/-

## ఏం చేస్తారో చేయండి...
# మా పెద్దిని కాపాడండి!

- యశోద వైద్యులకు కేసీఆర్ వేడుకోలు
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్యంపై ఆరా
- కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన బీఆర్ఎస్ అధినేత
- మరో 48 గంటల తర్వాతే స్పష్టత: వైద్యులు
- ప్రపంచస్థాయి చికిత్స అందిస్తున్నామని వెల్లడి



**హైదరాబాద్, జూలై 27 (మన విశ్వం):** తీవ్ర అస్వస్థతతో సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సీనియర్ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సోమవారం ఆసుపత్రికి వెళ్లారు. వైద్యులతో సుదీర్ఘంగా చర్చించి చికిత్స వివరాలు తెలుసుకున్న ఆయన, "ఏం చేస్తారో చేయండి... మా పెద్ది సుదర్శన్ రెడ్డిని కాపాడండి" అంటూ చేతులెత్తి నమస్కరిస్తూ వైద్యులను వేడుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.దాదాపు 45 నిమిషాల పాటు ఆసుపత్రిలో ఉన్న కేసీఆర్, ఐసీయూలో చికిత్స పొందుతున్న సుదర్శన్ రెడ్డికి అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. వైద్యులతో కలిసి చికిత్స విధానంపై సమగ్రంగా ఆరా తీశారు. అవసరమైన ఏ సహాయం కావాలన్నా పార్టీ తరపున అందిస్తామని, ఖర్చుకు వెనుకాడబోమని స్పష్టం చేశారు.

మిగతా 2లో...

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు
# హైకోర్టు షాక్

- పదవి నుంచి తొలగించి కొత్త అధికారిని నియమించాలంటూ సీఎస్‌కు ఆదేశాలు
- 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ధర్మాసనం




**హైదరాబాద్, జూలై 27 (మన విశ్వం):** హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘిస్తున్నారంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన ధర్మాసనం, ఆయనను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తప్పించి మరో అధికారిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)ను ఆదేశించింది. ఒక ఉన్నతాధికారి కోర్టు ఆదేశాలను వరుసగా ధిక్కరించడం తీవ్ర విషయమని స్పష్టం చేసింది. మల్కాజిగిరి పరిధిలోని

మిగతా 2లో...

# ఫోరెన్సిక్ ప్రయోగశాలకు కొత్త బలం

- 57 మంది శాస్త్రాధికారుల నియామకం
- నియామక పత్రాలు అందజేసిన సి.వి. ఆనంద్
- నేర దర్యాప్తు సామర్థ్యానికి మరింత ఊతం



**హైదరాబాద్, జూలై 27 (మన విశ్వం):** తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాలలో 57 మంది కొత్త శాస్త్రాధికారులు విధుల్లోకి చేరారు. తెలంగాణ డీజీపీ సి.వి. ఆనంద్ వారి చేతుల మీదుగా వారికి

మిగతా 2లో...

## రాహుల్ కలను
# సాకారం చేసిన సీపీ

- దివ్యాంగ యువకుడి చిరకాల కోరిక నెరవేర్చిన కమిషనర్ సుమతి
- కమిషనర్ కుర్చీలో కూర్చోబెట్టి పోలీస్ టోపీ తొడిగిన అధికారులు
- మానవీయ పోలీసింగ్‌కు నిదర్శనగా నిలిచిన కార్యక్రమం




**మేడ్చల్--మల్కాజిగిరి, జూలై 27 (మన విశ్వం):** పుట్టుకతోనే దివ్యాంగుడైన ఓ యువకుడి కలను మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ నిజం చేసింది. పోలీస్ అధికారి కావాలన్న రాహుల్ చిరకాల ఆకాంక్షను గుర్తించిన పోలీస్ కమిషనర్ సుమతి బడుగుల, అతడిని కమిషనరేట్‌కు ఆహ్వానించి మరపురాని అనుభూతిని అందించారు. కమిషనర్ కుర్చీలో కూర్చోబెట్టి పోలీస్ టోపీ ధరింపజేసి, ఒక రోజు పోలీస్ అధికారిగా సేవలందిస్తున్న అనుభూతిని కల్పించారు. కమిషనరేట్‌కు చేరుకున్న రాహుల్‌కు అధికారులు ఘన స్వాగతం

మిగతా 2లో...

## ప్లాస్టిక్ నోట్లకు
# గ్రీన్ సిగ్నల్

- రూ.10, రూ.20 నోట్లపై ప్రయోగాలు
- ఆర్బీఐ ప్రతిపాదనకు కేంద్ర ఆమోదం
- మన్నిక, పనితీరుపై క్షేత్రస్థాయి పరీక్షలు




**న్యూఢిల్లీ, జూలై 27 (మన విశ్వం):** దేశంలో ప్లాస్టిక్ లేదా పాలిమర్ కరెన్సీ నోట్లను ప్రవేశపెట్టే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రూ.10, రూ.20 విలువ కలిగిన పాలిమర్ నోట్లను ప్రయోగాత్మకంగా పరీక్షించేందుకు భారతీయ రిజర్వు బ్యాంకు చేసిన ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ విషయాన్ని

మిగతా 2లో...

## ప్రతి కుటుంబానికి
# ఒకే రిజిస్టర్!



- త్వరలో తెలంగాణలో అమలు
- మీ సేవ ద్వారానే సర్టిఫికెట్
- పౌర సేవలు మరింత సులభం

**తెలంగాణ బ్యూరో , జూలై 27 (మన విశ్వం):** తెలంగాణలో ప్రతి కుటుంబానికి ఒకే డిజిటల్ గుర్తింపును కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణ యం తీసుకుంది. రాష్ట్ర ప్రజలకు త్వరలో కుటుంబ రిజిస్టర్ అందు బాటులోకి తీసుకు రానున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.

మిగతా 2లో...

# గురి బంగారమే..!

- ప్రపంచకప్‌లో తెలంగాణ షూటర్ ఇషా సింగ్‌కు స్వర్ణం
- మను బాకర్‌కు కాంస్య పతకం

విజేతలను అభినందించిన సీఎం రేవంత్‌రెడ్డి

**స్పోర్ట్స్ ప్రతినిధి, జూలై 27(మన విశ్వం):** చైనాలోని హ్యాంగ్‌ఝౌలో జరుగుతున్న అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్‌ఎస్‌ఎఫ్) ప్రపంచకప్‌లో భారత షూటర్లు సత్తా చాటారు. మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో తెలంగాణ క్రీడాకారిణి ఇషా సింగ్ స్వర్ణ పతకంతో అగ్రస్థానంలో నిలవగా, మరో భారత షూటర్ మను బాకర్ కాంస్య పతకం కైవసం చేసుకున్నారు.
?ఒకే పోటీలో భారత్‌కు చెందిన ఇద్దరు షూటర్లు ఒకేసారి పీఠమెక్కి 'డబుల్ పోడియం' గౌరవాన్ని అందించడంపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. పతకాలు సాధించిన ఇషా సింగ్, మను బాకర్‌లకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**క్రీడాకారులకు స్ఫూర్తి: సీఎం**

"అంతర్జాతీయ వేదికపై ఇద్దరు మహిళా షూటర్లు దేశ ప్రతిష్ఠను చాటిచెప్పడం గర్వకారణం. ముఖ్యంగా తెలంగాణకు చెందిన ఇషా సింగ్ విజయం రాష్ట్రానికి ప్రత్యేక గౌరవాన్ని తీసుకొచ్చింది.




మిగతా 2లో...

## తాడిచెర్ల--2 ప్రాజెక్టు
# వేగవంతానికి విజ్ఞప్తి

- కేంద్ర మంత్రులతో కీలక భేటీలు
- స్థానిక యువతకు వెయ్యి ఉద్యోగాల డిమాండ్
- సింగరేణి పెన్షన్ పెంపుపై వినతి



**న్యూఢిల్లీ, జూలై 27 (మన విశ్వం):** తెలంగాణ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలపై రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ, గనుల శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, గనుల రంగ విస్తరణ, కార్మిక సంక్షేమం వంటి

మిగతా 2లో...

## రహదారి భద్రత..
# ప్రతి పౌరుడి బాధ్యత




దేశ అభివృద్ధికి రహదారులు జీవనాడులైతే, వాటిపై ప్రయాణించే ప్రజల ప్రాణ భద్రత అంతకంటే ముఖ్యమైనది. జాతీయ రహదారుల విస్తరణ, ఆధునిక వంతెనలు, వేగవంతమైన రవాణా వ్యవస్థ దేశ ప్రగతికి దోహదపడుతున్నా, రహదారి ప్రమాదాలు మాత్రం ప్రతి ఏడాది వేలాది కుటుంబాల్లో విషాదాన్ని

మిగతా 2లో...

మంగళవారం ,
జూలై 28, 2026
మన విశ్వం
VOICE OF THE PEOPLE-POWER OF TRUTH
తెలుగు వార్తా దినపత్రిక


# సంపాదకీయం

## జవాబుదారీతనం కోల్పోవడంతోనే ...
# ప్రజా ఉద్యమాలు !

దేశంలో యువత తక్షణ స్పందన కోరుకుంటోంది. సమస్యలపై తక్షణ చర్యలను కోరుతోంది. రాజకీయ నాయకులు లేదా పాలకులు సమస్యలపై తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతు న్నారు. కావాలనే తాత్సారం చేస్తున్నారు. దీంతో ప్రజల్లో తీవ్ర నిరాశా, నిస్పృహలు ఉన్నాయి. ఏ సమయంలో చేయాల్సిన పనిని అప్పుడే చేయడం లేదు. నాన్చివేత ధోరణి కారణంగా దేశం అడుగు ముందుకు వేయడం లేదు. జీఎస్టీని తీసుకుని వచ్చి గొప్పలు చెప్పారు. ప్రజలు దీనికి బలవుతున్నా పట్టించుకోలేదు. ఇప్పుడు జీఎస్టీ శ్లాబ్‌లను తగ్గించాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదు. ఆహార ధరలు పెరుగుతున్నా పట్టింపు లేదు. మందుల మాఫియాను అరికట్టడం లేదు. అవినీతి వేళ్లూనుకుని పోయింది. అయినా పట్టించుకోవడం లేదు. ఇలా ఒకటేమిటి అనేకానేక సమస్యలు ఉన్నాయి. ఇవన్నీ పట్టించుకోక పోవడం వల్లనే ..నీట్ పేపర్ లీక్ తరవాత యువత ఉద్యమించింది. ఇది మొదలు కాదు..అంతం కూడా కాదని పాలకులు గుర్తించాలి. ఇంతటితో ఇక పీడ విరగడ అయ్యిందని పాలకులు భావిస్తే అంతమయిందని మూల్యం చెల్లించుకో తప్పదు. యువత బొద్దింకలుగా మారి దేశ రాజధాని ఢిల్లీని చుట్టుముట్టే పరిస్థితి ఎందుకొచ్చిందని ఆత్మపరిశీలన చేసుకోవాలి. పార్లమెంట్ జరుగుతోంది. అయినా సమస్యలపై చర్చించడం లేదు. ఆరోరోజు కూడా విపక్షాలు ప్రధాని మోదీ, అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ సభాసమయాన్ని వృథా చేస్తున్నాయి. ఇది ప్రజల సమయం, ప్రజలు ఇచ్చిన అధికారం అని గుర్తించాలి. ఇలాగే చేస్తూ పోతే..పార్లమెంట్‌లో గబ్బిలాల్లా ఏళ్ల తరబడి పట్టుకుని వేల్లాడుతున్న నేతలను కూడా తొలగించడానికి ఉద్యమించక తప్పదేమో. ప్రశ్నపత్రాలు లీక్ కావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో అనేక సందర్భాల్లో జరిగాయి. దశాబ్దాల క్రితం ఇలాంటి ఘటనలు జరిగినప్పుడు మంత్రులు రాజీనామా చేసిన ఉదంతాలు కూడా ఉన్నాయి. కానీ ఇప్పుడే ఎందుకింత ఉద్యమం జరిగిందంటే కారణం యువతలో ఉన్న ఆక్రోశమని గుర్తించాలి. నాయకులు తీరుపట్ల ప్రజల్లో, ముఖ్యంగా యువతలో నిరాశా నిస్పృహలు పేరిగిపోతున్నాయని గ్రహించాలి. ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టే మూల స్తంభాలు తమ బాధ్యతల నుంచి దూరం జరగడం కూడా ప్రస్తుత దుస్థితికి కారణం.చట్టసభల్లో సమస్యలపై చర్చించి, వాటికి పరిష్కారం చూపడం లేదు. అసలు సమస్యలనే గుర్తించడం లేదు. ఇకవాటిపై చర్చల గురించి ఆలోచన తరవాత. ప్రధాన ప్రతిపక్షం సమస్యలపై చర్చ చేయకుండా సభను స్తంభింప చేయడం మాత్రమే చేస్తోంది. అధికార పక్షం ప్రజల సమస్యలకు జవాబు ఇవ్వడం లేదు. కేవలం తమ స్వప్రయోజనాల కోసం పార్లమెంటును నడపుతున్నారా అన్న భావన కలుగుతోంది. బొద్దింకలు చేపట్టిన ఆందోళన విరమణతో ప్రస్తుత సమస్య తాత్కాలికంగా సమసిపోతే పోవచ్చు. కానీ ప్రధాన వ్యవస్థలు తమ బాధ్యతను గుర్తించి మెలగని పక్షంలో మరో సమస్య వచ్చినప్పుడు ఆందోళనలు ఇంతకు మించి ఊపందుకుంటాయి. మన దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉన్నందువల్లే మనం స్వేచ్ఛగా జీవించగలుగుతున్నాం. దానిని బలహీనపరచడమంటే ప్రజాస్వామ్యం మనుగడే ప్రమాదంలో పడుతుంది. వ్యవస్థలకు వ్యతిరేకంగా కాకుండా వాటిల్లో జవాబుదారీ తనాన్ని తీసుకురావడానికి పోరాడవలసిన సమయం ఇప్పుడు ఆసన్నమైంది. కాక్రోచ్ జనతా పార్టీ కోరుతున్నది అదే కనుక నేతలు తమ పద్దతిని మార్చుకుంటే మంచిది. ముఖ్యంగా రాజకీయ పార్టీలు కూడా ఇప్పుడు ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఒక సామాన్యుడైన అభిజీత్ దీప్కే ప్రారంభించిన కాక్రోచ్ జనతా పార్టీ వెనుక నిలబడడం ద్వారా కాంగ్రెస్ తదితర పార్టీలు ఓ రకంగా తమ ఉనికిని కోల్పోయానే చెప్పాలి. వారు చేయాల్సిన పనిని వారి పార్టీలు చేయలేకపోయాయి. ఈ దుస్థితి ఎందుకొచ్చిందో రాజకీయ పార్టీలు ప్రశ్నించుకోవాలి. సామాన్య ప్రజలు చేపట్టిన ఆందోళనకు దిగి రావాల్సిన పరిస్థితి ఎందుకొచ్చిందో పాలకులు కూడా గ్రహించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలను, ప్రత్యర్థులను భయపెడుతూ ఎంతో కాలం మనుగడ సాగించలేమని పాలకులు గుర్తించాలి. ప్రజాస్వామ్యం మౌలిక సూత్రాలను ఆచరించి అమలు చేస్తామన్న నమ్మకాన్ని పాలకులు ప్రజల్లో కల్పించాలి. . పరిస్థితి చేయి దాటిపోతోందని గ్రహించిన తరవాతనే కేంద్ర ప్రభుత్వ పెద్దలు అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకున్నారు. సోషల్ మీడియా ఇంతలా విస్తరించిన ఈ కాలంలో ఏ విషయాన్నీ కూడా దాచిపెట్టలేమని ప్రభుత్వాలు, ప్రధాన పార్టీలు గుర్తించాలి. ముఖ్యంగా యువతలో పేరుకుపోతున్న నిరాశా నిస్పృహలకు సమాధానం చెప్పాలి. పార్లమెంటులో ఎప్పటికప్పుడు ప్రధాన సమస్యలపై అర్థవంతమైన చర్చలు సాగాలి. సమస్యలు పరిష్కారం అయ్యేలా తక్షణ చర్యలకు పూనుకోవాలి. దాశాబ్దాలుగా సమస్యలను నానబెడుతూ మరిని కొత్త సమస్యలకు కారణం కారాదు. అలాగే పాలకులు విలాసాలు వీడాలి. ప్రజల సొమ్మకు జవాబుదారీ తనాన్ని అలవరుచుకోవాలి. జల్సాలు చేసేందుకు చేసే ప్రయత్నాలను ఇప్పటికైనా ముగించాలి. లేదంటే ఏ చిన్న సంఘటన జరిగినా ఆందోళనలు మరింత ఉధృతంగా పుట్టుకురావొచ్చు. ఇప్పుడున్న నేతలు ఎవరినీ ప్రజలు ఎవరినీ నమ్మలేని పరిస్థితి ఏర్పడుతోంది. దానిని అధిగమించకపోతే పాలకులకు ఎదురుదెబ్బలు తప్పవు..

## ఇంద్రకీలాద్రిపై ఆషాఢ ఉత్సవాలు

• శాకంబరిగా దర్శనమిస్తున్న దుర్గమ్మ



**విజయవాడ,జూలై 27:** ప్రముఖ పుణ్యక్షేత్రం ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ సన్నిధిలో శాకంబరీ ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా వివిధ రకాల ఆకుకూరలు, పండ్లు, కూరగాయల అలంకారంలో దుర్గమ్మ దర్శనమిస్తున్నారు. మూలవిరాట్‌తో పాటు ఆలయ ప్రాంగణమంతా కూరగాయలతో అలంకరించారు. ఆషాఢ మాసంలో ప్రత్యేకంగా శాకంబరీ ఉత్సవాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. సకాలంలో వర్షాలు పడి, పాడిపంటలు పండి, దేశం సస్యశ్యామలంగా ఉండేందుకు ప్రతి ఏడాది శాకంబరీ ఉత్సవాలను నిర్వహిస్తారు. మూడు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాల్లో శాకంబరీ దేవిగా దుర్గమ్మ దర్శనమిస్తారు. ఉత్సవాల సందర్భంగా దుర్గమ్మ సన్నిధికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. జై దుర్గా.. జై జై దుర్గా నామస్మరణతో ఇంద్రకీలాద్రి మారుమోగుతోంది. అమ్మవారి ఒంటి మీద నుంచి తీసిన శాకాలతో కదంబ ప్రసాదాన్ని తయారు చేసి భక్తులకు పంపిణీ చేస్తారు. కదంబ ప్రసాదాన్ని స్వీకరిస్తే అనారోగ్యాలు పోయి ఆరోగ్యంగా ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆలయానికి పెద్దఎత్తున భక్తులు తరలివస్తుండటంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# ఏం చేస్తారో చేయండి...

వైద్యులు కేసీఆర్‌కు వివరాలు తెలియజేస్తూ, పెద్ది సుదర్శన్ రెడ్డికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రపంచస్థాయి చికిత్స అందిస్తున్నామని తెలిపారు. అవసరమైతే విదేశాల్లోని నిపుణుల సలహాలను కూడా తీసుకుంటున్నామని చెప్పారు. గుండె, ఊపిరితిత్తులు సహా ఇతర అవయవాలు స్పందిస్తున్నప్పటికీ, మెదడు పూర్తిగా స్పందించడానికి మరో 48 గంటలు పట్టే అవకాశం ఉందని వివరించారు. పూర్తి స్థాయి ఆరోగ్య పరిస్థితిపై స్పష్టమైన సమాచారం ఇవ్వడానికి మరికొంత సమయం అవసరమని పేర్కొన్నారు.

వైద్యుల వివరాలు విన్న అనంతరం కేసీఆర్, పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య స్వప్న, కుమారుడు నిదర్శన్ రెడ్డి, కుమార్తె ధర్మిష్టతో పాటు కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. "దేవుడి దయ, వైద్యుల కృషి, ప్రజల ఆశీస్సులతో ఆయన కోలుకుంటారు. ధైర్యంగా ఉండండి" అంటూ వారికి భరోసా కల్పించారు. అవసరమైన అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్ రెడ్డి, సత్యవతి రాథోడ్, పద్మారావు గౌడ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితర బీఆర్ఎస్ నాయకులు కేసీఆర్ వెంట ఉన్నారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు

లోతుకుంట ప్రాంత భూముల వివాదానికి సంబంధించిన కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను హైడ్రా అమలు చేయలేదంటూ శాంతా శ్రీరాం కన్స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాఖలు చేసిన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. కోర్టు స్టే ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ, హైడ్రా సిబ్బంది భూమిలో ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను తొలగించారని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

విచారణ సందర్భంగా ఇదే అంశానికి సంబంధించి పలుమార్లు కోర్టు ఆదేశాలు ఉల్లంఘించబడ్డాయని ధర్మాసనం పేర్కొంది. కోర్టు ఉత్తర్వులను అమలు చేయాల్సిన బాధ్యత ఉన్న అధికారే వాటిని ధిక్కరించడం సరికాదని వ్యాఖ్యానిస్తూ, రంగనాథ్ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరు కావాలని ఆదేశించింది.

ఇదిలా ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ జోక్యం చేసుకుని పూర్తి వివరాలతో అఫిడవిట్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపారు. ఆ అఫిడవిట్‌లో రంగనాథ్ కోర్టుకు క్షమాపణలు తెలియజేస్తూ, న్యాయవ్యవస్థపై తమకు సంపూర్ణ గౌరవం ఉందని పేర్కొన్నారు. అలాగే లోతుకుంట సర్వే నంబర్లు 1, 2 పరిధిలోని 40 ఎకరాల భూమిలో హైడ్రా ఎలాంటి చర్యలు చేపట్టలేదని వివరణ ఇచ్చారు.

అయితే, రంగనాథ్‌పై ఇప్పటికే 63 కోర్టు ధిక్కరణ పిటిషన్లు పెండింగ్‌లో ఉండటంపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఒకే అధికారిపై ఇంత పెద్ద సంఖ్యలో ధిక్కరణ కేసులు ఎందుకు నమోదయ్యాయో ప్రభుత్వం వివరణ ఇవ్వాలని ప్రశ్నించింది. అనంతరం రంగనాథ్‌ను హైడ్రా కమిషనర్ పదవి నుంచి తొలగించి, ఆయన స్థానంలో కొత్త అధికారిని నియమించాలని సీఎస్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. కోర్టులను ఆశ్రయించడం ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ఆ హక్కును పరిరక్షించడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని ధర్మాసనం స్పష్టం చేసింది.

## ఫోరెన్సిక్ ప్రయోగశాలకు కొత్త బలం

నియామక పత్రాలు అందజేశారు. ఈ నియామకాలతో రాష్ట్ర ఫోరెన్సిక్ విభాగం మరింత బలోపేతం కానుందని అధికారులు తెలిపారు. కొత్తగా నియమితులైన వారిలో 36 మంది పీహెచ్‌డీ పట్టభద్రులు, ఆరుగురు ఎం.టెక్, 12 మంది ఎం.ఎస్సీ, ముగ్గురు ఎంసీఏ విద్యార్హతలు కలిగిన వారు ఉన్నారు. అత్యున్నత విద్యార్హతలు కలిగిన నిపుణులు ఫోరెన్సిక్ విభాగంలో చేరడం వల్ల శాస్త్రీయ దర్యాప్తు మరింత సమర్థవంతంగా సాగుతుందని అధికారులు పేర్కొన్నారు. దేశంలో అత్యుత్తమ ఫోరెన్సిక్ ప్రయోగశాలల్లో ఒకటిగా తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాల ఇప్పటికే గుర్తింపు పొందింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, అత్యాధునిక పరికరాలు, శాస్త్రీయ విధానాలతో నేర పరిశోధనలకు అవసరమైన సేవలను అందిస్తూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది.గత ఏడాది ప్రయోగశాలలో 19,671 కేసులను పరిశీలించగా, వాటిలో 86 శాతం కేసులను పరిష్కరించినట్లు అధికారులు వెల్లడించారు. జాతీయ ప్రమాణాల గుర్తింపు పొందిన ఈ ప్రయోగశాల సమాచార సాంకేతిక చట్టంలోని నిబంధనల ప్రకారం కూడా అధికారిక గుర్తింపును కలిగి ఉంది. ఫోరెన్సిక్ రంగంలో నైపుణ్యం కలిగిన మానవ వనరులను పెంపొందించడం ద్వారా నేర దర్యాప్తు వేగవంతం కావడంతో పాటు శాస్త్రీయ ఆధారాలతో కేసుల విచారణ మరింత బలపడుతుందని అధికారులు తెలిపారు. ప్రజలకు సత్వర న్యాయం అందించడంలో ఫోరెన్సిక్ సేవలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతిక వసతులు, నిపుణుల సేవలు, విస్తృత మౌలిక సదుపాయాలతో తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ప్రయోగశాల తన సేవలను మరింత విస్తరించేందుకు సిద్ధమవుతోంది. కొత్తగా చేరిన శాస్త్రాధికారుల సేవలతో ఫోరెన్సిక్ విశ్లేషణ మరింత వేగవంతం కావడంతో పాటు నేరాల దర్యాప్తులో నాణ్యత మరింత పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాహుల్ కలను

పలికారు. అనంతరం కమిషనర్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోలీస్ అధికారిగా గౌరవిస్తూ కమిషనర్ కుర్చీలో కూర్చోబెట్టారు. పోలీస్ టోపీ ధరించిన రాహుల్ ముఖంలో కనిపించిన ఆనందం అక్కడున్న ప్రతి ఒక్కరినీ భావోద్వేగానికి గురిచేసింది. అధికారులు అతడిని అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రాహుల్ కుటుంబ సభ్యులు పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు. తమ కుమారుడి చిరకాల కోరికను నెరవేర్చిన ఈ క్షణాన్ని జీవితాంతం మరచిపోలేమని భావోద్వేగానికి లోనయ్యారు. రాహుల్ కూడా తన కలను సాకారం చేసిన పోలీస్ అధికారులకు ధన్యవాదాలు తెలిపాడు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రజలకు భద్రత కల్పించడం మాత్రమే కాకుండా సమాజంలో ఆశలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే కార్యక్రమాలకు కూడా పోలీస్ శాఖ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. దివ్యాంగులకు ప్రోత్సాహం అందించడం సమాజం బాధ్యత అని, పట్టుదలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందించినట్లు పేర్కొన్నారు.

ప్రజలతో మమేకమయ్యే కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా ఇలాంటి మానవీయ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. పోలీస్ శాఖపై ప్రజల్లో మరింత విశ్వాసం పెంపొందించడంలో ఇవి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

## ప్లాస్టిక్ నోట్లకు

కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లోక్‌సభలో లిఖితపూర్వక సమాధానం ద్వారా వెల్లడించారు. ప్రయోగాత్మక కార్యక్రమంలో భాగంగా రూ.10, రూ.20 విలువ కలిగిన వంద కోట్ల చొప్పున పాలిమర్ నోట్లను భారతీయ రిజర్వు బ్యాంకు ముద్రించి చలామణిలోకి తీసుకురానుంది. భారత వాతావరణ పరిస్థితుల్లో ఈ నోట్లు ఎంతకాలం మన్నికగా ఉంటాయి, ప్రజల వినియోగానికి ఎంతవరకు అనుకూలంగా ఉంటాయనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు. ఈ పరీక్షల ఫలితాల ఆధారంగానే దేశవ్యాప్తంగా వీటి విస్తృత వినియోగంపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

ప్రస్తుతం చలామణిలో ఉన్న కాగితపు కరెన్సీ నోట్లను రద్దు చేసే ఆలోచన ప్రభుత్వం వద్ద లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. పాలిమర్ నోట్లు అందుబాటులోకి వచ్చినప్పటికీ కాగితపు నోట్లు కూడా సమాంతరంగా చలామణిలో కొనసాగుతాయని మంత్రి తెలిపారు. ప్రజలు ప్రస్తుతం ఉపయోగిస్తున్న కరెన్సీ నోట్ల చెల్లుబాటుపై ఎలాంటి ప్రభావం ఉండదని పేర్కొన్నారు. పాలిమర్ నోట్లు సాధారణ కాగితపు నోట్లతో పోలిస్తే ఎక్కువకాలం మన్నికగా ఉంటాయని భారతీయ రిజర్వు బ్యాంకు భావిస్తోంది. ఇవి తేమ, నీరు, మురికి వంటి ప్రభావాలకు తట్టుకునే సామర్థ్యాన్ని కలిగి ఉండటంతో పాటు సులభంగా చిరిగిపోవు. ముఖ్యంగా ఎక్కువగా వినియోగించే తక్కువ విలువ కలిగిన నోట్లు త్వరగా దెబ్బతినకుండా ఉండేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు.

తక్కువ విలువ కలిగిన కాగితపు నోట్లు తరచూ చిరిగిపోవడం వల్ల వాటిని మళ్లీ ముద్రించాల్సి వస్తోంది. దీంతో ముద్రణ, రవాణా, నిర్వహణ వ్యయాలు పెరుగుతున్నాయి. పాలిమర్ నోట్ల వినియోగం పెరిగితే ఈ ఖర్చులు గణనీయంగా తగ్గే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అదే సమయంలో నకిలీ కరెన్సీ నియంత్రణలో కూడా పాలిమర్ నోట్లు ఉపయోగకరంగా మారే అవకాశాలను పరిశీలిస్తున్నారు. ప్రపంచంలోని పలు దేశాలు ఇప్పటికే పాలిమర్ కరెన్సీ నోట్లను విజయవంతంగా వినియోగిస్తున్నాయి. ఆ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని భారతీయ పరిస్థితులకు అనుగుణంగా ఈ ప్రయోగాన్ని చేపడుతున్నారు. ప్రయోగాత్మక దశ విజయవంతమైతే భవిష్యత్తులో దేశవ్యాప్తంగా పాలిమర్ నోట్ల వినియోగాన్ని విస్తరించే అంశంపై భారతీయ రిజర్వు బ్యాంకు, కేంద్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నాయి.

ప్రతి కుటుంబానికి

పౌర సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు కుటుంబానికి సంబంధిం చిన సమగ్ర సమా చారాన్ని ఒకే రికార్డులో అందు బాటులో ఉంచేందుకు ఈ వ్యవస్థనుఅ మలు చేయాలని నిర్ణయించిందిఈ కుటుంబ రిజిస్టర్‌లో కుటుంబ సభ్యుల వివరాలు, కుటుంబ నిర్మాణం తదితర సమాచారం అధికారిక రికార్డు రూపంలో నమోదు చేయనున్నారు. దీంతో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఒకే సమాచారాన్ని పదేపదే సమర్పించాల్సిన అవసరం తగ్గి, సేవల అందజేత మరింత వేగవంతం కానుంది.

ప్రభుత్వం ఈ సేవను మీ సేవ కేంద్రాలు, మీ సేవ ఆన్‌లైన్ పోర్టల్, మొబైల్ యాప్ ద్వారా ప్రజలకు అందుబాటులోకి తీసుకురానుంది. కుటుంబ రిజిస్టర్ సర్టిఫికెట్ కోసం ప్రజలు ఆన్‌లైన్‌లో లేదా సమీపంలోని మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించనున్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, పౌర ధ్రువపత్రాల జారీ, కుటుంబ ఆధారిత సేవల నిర్వహణలో ఈ కుటుంబ రిజిస్టర్ కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు భావిస్తున్నారు. కుటుంబ సమాచారాన్ని ఒకే డిజిటల్ వేదికపై అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రభుత్వ సేవల్లో పారదర్శకత, ఖచ్చితత్వం, సమయపాలన మరింత మెరుగుపడుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది.

# గురి బంగారమే..!

ఆమె కఠోర సాధన, అంకితభావం యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తాయి" అని ముఖ్యమంత్రి కొనియాడారు. భవిష్యత్తులో కూడా వీరిద్దరూ మరిన్ని విజయాలు సాధించి, ప్రపంచ వేదికపై భారత పతాకాన్ని మరింత ఎత్తున ఎగురవేయాలని ఆకాంక్షించారు.

?మహిళా క్రీడాకారులు సాధిస్తున్న ఈ వరుస విజయాలు దేశంలో క్రీడల పట్ల యువతకు ఆసక్తిని, కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయని క్రీడా వర్గాలు అభిప్రాయపడ్డాయి.

# తాడిచెర్ల--2 ప్రాజెక్టు

అంశాలపై కేంద్ర ప్రభుత్వ సహకారం కోరుతూ పలు వినతిపత్రాలను సమర్పించారు. మొదట కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కలిసి తెలంగాణలో కార్మిక సంక్షేమ కార్యక్రమాల విస్తరణ, ఉపాధి అవకాశాల పెంపు, కేంద్ర పథకాల సమర్థ అమలుకు అదనపు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించే చర్యలకు కేంద్రం మద్దతు ఇవ్వాలని కోరారు.

అనంతరం కేంద్ర నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత శాఖ మంత్రి జయంత్ చౌదరిని కలిసి యువతకు అత్యాధునిక నైపుణ్య శిక్షణ, ఆధునిక సాంకేతిక శిక్షణ కేంద్రాల ఏర్పాటు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ కార్యక్రమాల విస్తరణపై చర్చించారు. మారుతున్న ఉపాధి అవసరాలకు అనుగుణంగా శిక్షణా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిసి పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గానికి కీలకమైన తాడిచెర్ల--2 బొగ్గు గని ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల యువతకు ప్రాధాన్యం ఇస్తూ కనీసం వెయ్యి ఉద్యోగాలు కల్పించాలని, నిర్వాసిత కుటుంబాలకు పునరావాసం, పునరుద్ధరణ ప్యాకేజీని సమర్థంగా అమలు చేయాలని కోరారు.

సింగరేణి సంస్థ నుంచి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు కనీసం నెలకు రూ.10 వేల పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని కూడా కేంద్రాన్ని కోరారు. సింగరేణి విస్తరణ, కొత్త బొగ్గు గనుల అభివృద్ధి, గనుల ప్రభావిత ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం సమర్పించిన ప్రతిపాదనలను సానుకూలంగా పరిశీలిస్తామని కేంద్ర మంత్రులు హామీ ఇచ్చినట్లు డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి తెలిపారు. తాడిచెర్ల--2 ప్రాజెక్టు వేగవంతం, స్థానిక యువతకు ఉద్యోగాలు, నిర్వాసితులకు పునరావాసం, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల పెన్షన్ పెంపు వంటి అంశాలపై సంబంధిత శాఖలతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రులు పేర్కొన్నట్లు వెల్లడించారు.

# రహదారి భద్రత..

నింపుతున్నాయి. అనేక మంది ప్రాణాలు కోల్పోతుండగా, మరెందరో శాశ్వత వైకల్యంతో జీవితాన్ని గడపాల్సి వస్తోంది. ఈ పరిస్థితికి రహదారుల లోపాలు మాత్రమే కాదు, మానవ నిర్లక్ష్యం కూడా ప్రధాన కారణమన్న విషయాన్ని విస్మరించరాదు.

రహదారి భద్రతను కేవలం ప్రభుత్వ బాధ్యతగా చూడటం సరైంది కాదు. వాహనం నడిపే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చు. అతివేగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం, నిర్లక్ష్యంగా ఓవర్‌టేక్ చేయడం వంటి చర్యలు ప్రాణాంతక పరిణామాలకు దారితీస్తున్నాయి. కొద్దిపాటి సమయాన్ని ఆదా చేయాలనే ఆతురత జీవితాంతం బాధను మిగల్చే ప్రమాదంగా మారకూడదు. వేగ పరిమితులను గౌరవించడం, ట్రాఫిక్ సంకేతాలను పాటించడం, పాదచారులకు దారి ఇవ్వడం వంటి సాధారణ జాగ్రత్తలే ఎన్నో ప్రాణాలను కాపాడగలవు.

ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన హెల్మెట్‌ను, కారులో ప్రయాణించే వారు సీటు బెల్టును తప్పనిసరిగా వినియోగించాలి. ఇవి జరిమానా నుంచి తప్పించుకునేందుకు కాదు, ప్రాణ రక్షణ కోసం అన్న అవగాహన ప్రతి ఒక్కరిలో పెరగాలి. చిన్నారులను సురక్షితంగా కూర్చోబెట్టడం, వాహన సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించకపోవడం కూడా కుటుంబాల బాధ్యతగా భావించాలి.

రహదారి భద్రతలో పాదచారుల పాత్ర కూడా కీలకమే. జీబ్రా క్రాసింగ్‌లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నళ్లను పాటించడం, రహదారిని ఆకస్మికంగా దాటకుండా జాగ్రత్తపడడం అవసరం. రాత్రివేళల్లో ప్రతిబింబించే రంగుల దుస్తులు ధరించడం, చిన్నారులను రద్దీ రహదారులపై ఒంటరిగా వదిలేయకుండా చూసుకోవడం వంటి చిన్న జాగ్రత్తలు పెద్ద ప్రమాదాలను నివారించగలవు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో వాహనదారులు మరింత అప్రమత్తంగా వ్యవహరించాలి.

విద్యాసంస్థలు కూడా రహదారి భద్రతపై విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉంది. ట్రాఫిక్ నిబంధనలు, బాధ్యతాయుత డ్రైవింగ్, రోడ్డు భద్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాధ్యత గల పౌరులను తీర్చిదిద్దవచ్చు. డ్రైవింగ్ లైసెన్సు జారీకి ముందు నాణ్యమైన శిక్షణను తప్పనిసరి చేయడంపై కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాలి.

ప్రభుత్వాల బాధ్యత కూడా అంతే కీలకం. సురక్షిత రహదారుల నిర్మాణం, హెచ్చరిక బోర్డులు, వీధి దీపాలు, స్పష్టమైన రహదారి గుర్తులు, పాదచారుల వంతెనలు, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపు, వేగ నియంత్రణ చర్యలు వంటి మౌలిక సదుపాయాలను నిరంతరం మెరుగుపరచాలి. ట్రాఫిక్ అమలు వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడంతో పాటు నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అయితే శిక్షల భయం కంటే స్వచ్ఛందంగా నిబంధనలు పాటించే సంస్కృతి ఏర్పడినప్పుడే శాశ్వత మార్పు సాధ్యమవుతుంది.

ప్రమాదాల అనంతరం అత్యవసర వైద్య సేవల ప్రాధాన్యాన్ని కూడా విస్మరించలేం. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులకు ప్రాథమిక చికిత్స అందించడం, అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడం, సహాయక చర్యల్లో భాగస్వాములు కావడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత. ప్రమాద బాధితులకు సహాయం చేసే 'గుడ్ సమారిటన్'లకు చట్టపరమైన రక్షణ ఉందన్న విషయంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

రహదారి భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించడంలో మాధ్యమాల పాత్ర కూడా అత్యంత కీలకం. ప్రమాదాల వార్తలను మాత్రమే కాకుండా, వాటి కారణాలు, నివారణ మార్గాలు, నిపుణుల సూచనలను కూడా ప్రజలకు చేరవేయాలి. అవగాహన పెంచే కథనాలు, ప్రచార కార్యక్రమాలు సమాజంలో బాధ్యతాయుతమైన మార్పుకు దోహదపడతాయి.

రహదారి భద్రత ఒకరోజు ప్రచార కార్యక్రమం కాదు; ప్రతి రోజు, ప్రతి ప్రయాణంలో పాటించాల్సిన జీవన విధానం. ప్రతి వాహనదారుడు బాధ్యతతో వ్యవహరిస్తే, ప్రతి పాదచారి అప్రమత్తంగా ఉంటే, ప్రతి కుటుంబం భద్రతకు ప్రాధాన్యం ఇస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చు. సురక్షిత రహదారుల నిర్మాణం ప్రభుత్వ చర్యలతో మాత్రమే సాధ్యం కాదు; ప్రజల సహకారం, క్రమశిక్షణ, బాధ్యతాయుత ప్రవర్తనతోనే అది సాకారం అవుతుంది. ప్రాణం అమూల్యమనే భావన ప్రతి ఒక్కరిలో బలపడినప్పుడే మన రహదారులు నిజమైన అర్థంలో సురక్షిత మార్గాలుగా మారగలవు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరాలి

- ఐఐటీ, నీట్ లక్ష్యంగా కృషి చేయాలి
- మహేశ్వరం మోడల్ స్కూల్‌లో ప్రధాన కార్యదర్శి పర్యటన
- విద్యార్థులతో మమేకమైన సంజయ్ జాజు



**రంగారెడ్డి, జూలై 27 (మన విశ్వం ):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు కూడా కష్టపడి చదివితే ఐఐటీ, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించి ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. సోమవారం మహేశ్వరంలోని తెలంగాణ మోడల్ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యంతో మమేకమై విద్యా బోధన, పాఠశాల వాతావరణంపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన సంజయ్ జాజు, తరగతులు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా, ఉపాధ్యాయులు సమర్థవంతంగా బోధిస్తున్నారా అనే అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులు చదువుతో పాటు తమ భవిష్యత్ లక్ష్యాలను స్పష్టంగా నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న అవకాశాలను పూర్తిగా వినియోగించుకుంటే అత్యున్నత విజయాలు సాధించడం సాధ్యమేనని చెప్పారు.

ముఖ్యమంత్రి కూడా ప్రభుత్వ పాఠశాలలోనే చదివి రాష్ట్ర అత్యున్నత పదవిని అధిరోహించిన విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులు తమ సామర్థ్యాన్ని విశ్వసించి ముందుకు సాగాలని ఆయన ప్రోత్సహించారు. క్రమశిక్షణ, అంకితభావం, నిరంతర సాధనతో ఏ లక్ష్యాన్నైనా చేరుకోవచ్చని విద్యార్థులకు వివరించారు. పలువురు విద్యార్థులను వ్యక్తిగతంగా పలకరించి వారి భవిష్యత్ ఆశయాల గురించి తెలుసుకుని అభినందించారు. తన విద్యార్థి దశలో ఒక ఉన్నతాధికారి పాఠశాలను సందర్శించడం తనలో సివిల్ సర్వీసుల పట్ల ఆసక్తిని పెంచిందని సంజయ్ జాజు గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో తాను కృషి చేసి భారత పరిపాలనా సేవలో చేరినట్లు తెలిపారు. విద్యార్థులు కూడా తమ జీవితంలో ఎదురయ్యే ప్రతి అవకాశాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిన డిజిటల్ అభ్యాస వనరులను సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన కార్యదర్శి విద్యార్థులకు సూచించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలోనే ఐఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించే లక్ష్యంతో కష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తూ, వారికి మార్గనిర్దేశం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ. గోపితో సమావేశమైన సంజయ్ జాజు పాఠశాల మౌలిక వసతులు, అవసరాలు, ఎదురవుతున్న సమస్యలపై సమీక్ష నిర్వహించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రాంగణంలో మొక్క నాటి, పరిశుభ్రతతో పాటు క్రమశిక్షణ, విద్యా ప్రమాణాలను కాపాడుతున్న ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శి కృష్ణ ఆదిత్య, శశాంక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే



- వినతిపత్రాలు అందజేసిన నాయకులు
- క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వక భేటీ
- బీఆర్ఎస్ కార్యకర్తకు జన్మదిన శుభాకాంక్షలు

**హైదరాబాద్, జూలై 27 (మన విశ్వం ):** బీఆర్ఎస్ శాసనసభాపక్ష విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను పేట్ బషీరాబాద్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు ఆహ్వాన పత్రాలు, వినతిపత్రాలను ఎమ్మెల్యేకు అందజేశారు.

నియోజకవర్గ అభివృద్ధి, ప్రజలకు సంబంధించిన పలు అంశాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చినట్లు సమాచారం. ప్రజల నుంచి వచ్చిన వినతులను పరిశీలించి సంబంధిత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని కేపీ వివేకానంద్ హామీ ఇచ్చారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అనంతరం గాజులరామారం డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రావణ్ తన జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణ్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

నాయకులు, కార్యకర్తలు ప్రజలతో నిరంతరం మమేకమై పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సూచించారు. సమాజ సేవను లక్ష్యంగా పెట్టుకుని ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు. ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు.

# తెలంగాణ రక్షణ సేన విస్తరణ

- మరో 19 స్థానాలకు ఇన్‌ఛార్జీల నియామకం
- బీసీలకు అధిక ప్రాధాన్యం
- లోక్‌సభ, అనుబంధ విభాగాలకు బాధ్యతలు



**హైదరాబాద్, జూలై 27 (మన విశ్వం ):** తెలంగాణ రక్షణ సేన సంస్థాగత విస్తరణలో భాగంగా మరో 19 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జీలను నియమిస్తూ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత రెండో విడత జాబితాను విడుదల చేశారు. ఇప్పటికే 23 అసెంబ్లీ నియోజకవర్గాలకు బాధ్యతలు అప్పగించిన అనంతరం రెండో విడతలో కొత్త నియామకాలు చేపట్టారు. అదే విధంగా తొమ్మిది లోక్‌సభ నియోజకవర్గాలకు కూడా ఇన్‌ఛార్జీలను నియమిస్తూ సంస్థాగత బలోపేతానికి చర్యలు తీసుకున్నారు. రెండో విడత నియామకాలలో వెనుకబడిన తరగతులకు అధిక ప్రాధాన్యం కల్పించారు. మొత్తం 19 అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలలో 10 మంది వెనుకబడిన తరగతుల నాయకులకు అవకాశం కల్పించినట్లు పార్టీ ప్రకటించింది. అన్ని వర్గాలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు సామాజిక సమతుల్యతను దృష్టిలో ఉంచుకుని నియామకాలు చేపట్టినట్లు వెల్లడించింది. పార్టీ అనుబంధ విభాగాలకు కూడా రాష్ట్ర స్థాయి బాధ్యతలను ప్రకటించారు. మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా పడాల మనోజ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కనగల చైతన్య, ఉపాధ్యక్షురాలిగా అయిలి కవితను నియమించారు. విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా జానపాటి రాము యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మునుకుంట్ల నవీన్ గౌడ్, ఉపాధ్యక్షురాలిగా చింతలపాటి రాధశ్రీకి బాధ్యతలు అప్పగించారు.

బీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా అల్లంపల్లి రామకోటి, ప్రధాన కార్యదర్శిగా గొరిగె నర్సింహా, ఉపాధ్యక్షులుగా కుసుమ రజిత, ఈదులకంటి శైలజ గౌడ్‌ను నియమించారు. పార్టీ బలోపేతంతో పాటు వివిధ సామాజిక వర్గాలకు ప్రాధాన్యం కల్పించే లక్ష్యంతో ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ పేర్కొంది. జిల్లా స్థాయి సంస్థాగత నిర్మాణాన్ని కూడా మరింత పటిష్ఠం చేసే దిశగా గ్రేటర్ వరంగల్, సూర్యాపేట, రాజన్న సిరిసిల్ల జిల్లాలకు అధ్యక్షులను నియమించారు. గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నడిపెల్లి వెంకటేశ్వరరావు, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడిగా కుందూరు దేవేందర్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలిగా సుమలత సుధాకర్ శర్మకు బాధ్యతలు అప్పగించారు.

ఈ నియామకాలతో పార్టీ సంస్థాగత నిర్మాణం మరింత బలోపేతం అవుతుందని నాయకత్వం అభిప్రాయపడింది. అసెంబ్లీ, లోక్‌సభ నియోజకవర్గాల స్థాయిలో పార్టీ కార్యకలాపాలను విస్తరించడం, ప్రజా సమస్యలపై ఉద్యమాలను మరింత వేగవంతం చేయడం, గ్రామస్థాయి వరకు పార్టీని బలోపేతం చేయడమే ఈ నియామకాల ప్రధాన ఉద్దేశమని పార్టీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది.

# గిరిజన మహిళలకు కలెక్టర్ భరోసా

- ఇప్పపువ్వు లడ్డు విక్రయాల పరిశీలన
- స్వయం ఉపాధికి పూర్తి ప్రోత్సాహం
- ఆదాయ వృద్ధికి జిల్లా యంత్రాంగం అండ



**ములుగు, జూలై 27 (మన విశ్వం ):** గిరిజన మహిళల స్వయం ఉపాధి, ఆదాయ వృద్ధికి జిల్లా యంత్రాంగం అన్ని విధాలా సహకారం అందిస్తుందని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తెలిపారు. కలెక్టరేట్ ఆవరణలో ములుగు మండలం పొట్లాపూర్ గ్రామానికి చెందిన సీత స్వయం సహాయక సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన ఇప్పపువ్వు లడ్డు విక్రయ కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు సుభద్ర, లక్ష్మి, శైలజతో కలెక్టర్ మాట్లాడారు. ఇప్పపువ్వు లడ్డు తయారీ విధానం, ముడి పదార్థాల సేకరణ, రోజువారీ ఉత్పత్తి సామర్థ్యం, విక్రయాలు, వినియోగదారుల ఆదరణ వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. సంప్రదాయ ఆహార ఉత్పత్తులను ఆధునిక మార్కెట్‌కు అనుసంధానం చేస్తూ మహిళలు స్వయం ఉపాధి పొందడం అభినందనీయమని పేర్కొన్నారు.

నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని మహిళలకు సూచించారు. రుచికరమైన, నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా వినియోగదారుల విశ్వాసాన్ని మరింత పెంచుకోవచ్చని చెప్పారు. ఉత్పత్తుల నాణ్యతే మార్కెట్‌లో స్థిరమైన గుర్తింపును తీసుకువస్తుందని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో లభించే అటవీ ఉత్పత్తులకు విలువ జోడించి మార్కెట్‌లో విక్రయించడం ద్వారా మహిళల ఆదాయాన్ని పెంచే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. సంప్రదాయ ఆహార పదార్థాలకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉన్న నేపథ్యంలో మహిళా సంఘాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

గిరిజన మహిళల నైపుణ్యాలను వెలికితీసి వారికి స్థిరమైన ఉపాధి కల్పించేందుకు జిల్లా యంత్రాంగం అవసరమైన శిక్షణ, ప్రోత్సాహం, మార్కెటింగ్ సహకారం అందిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. స్వయం సహాయక సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ మహిళలు స్వయం ఉపాధి ద్వారా కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇలాంటి వినూత్న ప్రయత్నాలకు జిల్లా పరిపాలన ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, గిరిజన మహిళల ఉత్పత్తులకు విస్తృత మార్కెట్ కల్పించేందుకు అవసరమైన చర్యలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.

# ఓటర్ల నమోదు పూర్తి చేయాలి

- బీఎల్‌ఏలతో భట్టి సమావేశం
- 90 శాతం మ్యాపింగ్ పూర్తి
- వంద శాతం నమోదే లక్ష్యం



**మధిర, జూలై 27 (మన విశ్వం):** మధిర నియోజకవర్గంలోని బూత్ స్థాయి ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బీఎల్‌ఏల పాత్ర కీలకమని పేర్కొంటూ ప్రతి అర్హుడి ఓటు హక్కు రక్షణకు బాధ్యతాయుతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును కాపాడటమే ప్రజాస్వామ్యానికి బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంలో క్షేత్రస్థాయిలో కృషి చేస్తున్న బీఎల్‌ఏలను భట్టి విక్రమార్క అభినందించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను నమోదు చేయడంతో పాటు, ఎలాంటి పొరపాట్లు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి అర్హుడి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మధిర నియోజకవర్గంలో ఇప్పటికే 90 శాతం ఓటర్ల మ్యాపింగ్ పూర్తయిందని భట్టి విక్రమార్క తెలిపారు. మిగిలిన ప్రక్రియను కూడా బూత్‌ల వారీగా సమన్వయంతో వేగంగా పూర్తి చేసి వంద శాతం నమోదును సాధించాలని బీఎల్‌ఏలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి బూత్‌లో నమోదుకు మిగిలిన ఓటర్లను గుర్తించి ప్రక్రియను త్వరితగతిన ముగించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత, కచ్చితత్వానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి తప్పిపోకుండా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ఓటు హక్కు ప్రాధాన్యతను వివరించాలని బీఎల్‌ఏలకు సూచించారు.పార్టీ కోసం నిబద్ధతతో పనిచేస్తున్న ప్రతి బీఎల్‌ఏకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భట్టి విక్రమార్క తెలిపారు. బీఎల్‌ఏలకు సహకరిస్తున్న వారి కుటుంబ సభ్యుల సేవలను కూడా ఆయన అభినందించారు. వారి సహకారంతోనే క్షేత్రస్థాయిలో కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. బీఎల్‌ఏల కుటుంబాల సంక్షేమంపై కూడా పార్టీ ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని భట్టి విక్రమార్క తెలిపారు. వారి పిల్లల విద్య, ఉద్యోగ అవకాశాల విషయంలో అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ప్రతి కార్యకర్త సమిష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యం

- 49 దరఖాస్తులు స్వీకరణ
- సత్వర పరిష్కారానికి కలెక్టర్ ఆదేశం
- అధికారులకు ప్రత్యేక సూచనలు



**ములుగు, జూలై 27 (మన విశ్వం ):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ వారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 49 దరఖాస్తులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. వాటిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించినవి 10, పెన్షన్లకు సంబంధించినవి 10, భూ సమస్యలకు సంబంధించినవి 16, ఇతర శాఖలకు సంబంధించినవి 13 దరఖాస్తులు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రతి అర్జీని సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. సమస్యల తీవ్రతను బట్టి అధికారులు వెంటనే స్పందించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రజావాణి ద్వారా వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ ప్రతి అర్జీపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని కలెక్టర్ తెలిపారు. వివిధ శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ, సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్వో రవికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పెండింగ్ లేకుండా పరిష్కరించేలా అన్ని శాఖలు చర్యలు చేపట్టాలని కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పునరుద్ఘాటించారు.

# పారిశ్రామికాభివృద్ధిపై ప్రధాన కార్యదర్శి సమీక్ష

- ఈసిటీ, మంకాల్, మహేశ్వరం పరిశ్రమల సందర్శన
- పెట్టుబడులు, ఉపాధి అవకాశాలపై ఆరా
- పరిశ్రమలకు మరింత ప్రోత్సాహం కల్పిస్తామని హామీ



**హైదరాబాద్, జూలై 27 (మన విశ్వం ):** రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, తయారీ రంగ విస్తరణ, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి కల్పన పురోగతిని సమీక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఈసిటీ ఎలక్ట్రానిక్ తయారీ క్లస్టర్, మంకాల్ పారిశ్రామికవాడ, మహేశ్వరం జనరల్ పార్క్‌లోని పలు పరిశ్రమలను సందర్శించారు. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఉపాధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్, ప్రభుత్వ కార్యదర్శి, సంస్థ కార్యనిర్వాహక సంచాలకుడు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించారు. మొదట ఈసిటీలోని ప్రీమియర్ ఎనర్జీస్ ఫొటోవోల్టాయిక్ సంస్థను సందర్శించిన ప్రధాన కార్యదర్శి అక్కడ ఏర్పాటు చేసిన అత్యాధునిక సౌర విద్యుత్ ఫలకాల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. 25 ఎకరాల్లో ఏర్పాటైన ఈ పరిశ్రమలో రూ.1,240 కోట్ల పెట్టుబడితో సుమారు 1,200 మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు వివరించారు. ఉత్పత్తి సామర్థ్యం, భవిష్యత్ విస్తరణ, తయారీ ప్రక్రియలపై ప్రధాన కార్యదర్శి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం నాలుగు ఎకరాల్లో ఏర్పాటు చేసిన అవాంటెల్ సంస్థను సందర్శించారు. రక్షణ రంగానికి అవసరమైన అత్యాధునిక ఎలక్ట్రానిక్ పరికరాలు, ఉపగ్రహ పేలోడ్ వ్యవస్థలు, భూతల నియంత్రణ మౌలిక సదుపాయాల తయారీలో ఈ సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వివరించారు. రూ.59.22 కోట్ల పెట్టుబడితో సుమారు 400 మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ పరిశ్రమ పనితీరును ప్రధాన కార్యదర్శి సమీక్షించి, అధునాతన సాంకేతిక తయారీ రంగంలో తెలంగాణ ముందంజలో ఉండడం అభినందనీయమని పేర్కొన్నారు. మంకాల్ పారిశ్రామికవాడలో చిరిపాల్ పాలీ ఫిలిమ్స్ సంస్థను సందర్శించిన సంజయ్ జాజు ప్రత్యేక పారిశ్రామిక ఫిల్ముల తయారీ ప్రక్రియను పరిశీలించారు. ప్రారంభ దశతో పాటు విస్తరణ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తిచేసి ప్రస్తుతం వాణిజ్య ఉత్పత్తి కొనసాగిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు వివరించారు. రూ.284.02 కోట్ల పెట్టుబడితో సుమారు 500 మందికి ఉపాధి కల్పిస్తున్న ఈ పరిశ్రమ రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి దోహదపడుతోందని ఆయన పేర్కొన్నారు.

మహేశ్వరం జనరల్ పార్క్‌లోని విప్రో ఎంటర్‌ప్రైజెస్ తయారీ కేంద్రాన్ని సందర్శించిన ప్రధాన కార్యదర్శి అక్కడి ఉత్పత్తి విభాగాలు, విస్తరణ పనులను పరిశీలించారు. 30 ఎకరాల్లో ఏర్పాటైన ఈ పరిశ్రమలో రూ.174.34 కోట్ల పెట్టుబడితో 331 మందికి ఉపాధి లభిస్తున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ కేంద్రాన్ని సందర్శించి ఆధునిక తయారీ విధానాలను పరిశీలించారు. 3.7 ఎకరాల్లో ఏర్పాటైన ఈ పరిశ్రమలో రూ.374.05 కోట్ల పెట్టుబడితో 2,782 మందికి ఉపాధి కల్పిస్తున్నట్లు వెల్లడించారు. పరిశ్రమల ప్రతినిధులతో సమావేశమైన ప్రధాన కార్యదర్శి పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న సహకారంపై చర్చించారు. పెట్టుబడిదారులకు అనుకూల వాతావరణం, ప్రపంచ స్థాయి పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులను మరింత ఆకర్షించడం, తయారీ రంగాన్ని బలోపేతం చేయడం, యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పరిశ్రమలు తెలంగాణ తయారీ రంగాన్ని బలోపేతం చేయడంలో, భారీ పెట్టుబడులను ఆకర్షించడంలో, వేలాది మందికి ఉపాధి కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని సంజయ్ జాజు అభినందించారు.

మంగళవారం ,
జూలై 28, 2026
మన విశ్వం
VOICE OF THE PEOPLE-POWER OF TRUTH
తెలుగు వార్తా దినపత్రిక



# డీఆర్‌డీవోలో భద్రతా విన్యాసం

- కీసరలో మాక్ డ్రిల్ నిర్వహణ
- భద్రతా ఏర్పాట్లపై సమీక్ష
- అప్రమత్తంగా పోలీసు యంత్రాంగం



**మేడ్చల్--మల్కాజిగిరి, జూలై 27(మన విశ్వం ):** ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ కీసరలోని డీఆర్‌డీవో కేంద్రంలో మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో భద్రతా మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీవో కీలక సంస్థాపనతో పాటు పరిసర ప్రాంతాల్లో భద్రతా ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి స్పందన సామర్థ్యాన్ని పరీక్షించారు. మాక్ డ్రిల్ సందర్భంగా భద్రతా సిబ్బంది అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన విధివిధానాలను ఆచరణాత్మకంగా అమలు చేశారు. కీలక ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి భద్రతా వ్యవస్థల పనితీరును సమీక్షించారు. ఏ పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనేందుకు సిబ్బంది సంసిద్ధతను పరిశీలించారు. ప్రజల భద్రతకు ఎలాంటి విఘాతం కలగకుండా కీలక ప్రభుత్వ, రక్షణ సంస్థల వద్ద భద్రతను మరింత పటిష్ఠం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ పరిధిలోని కీలక ప్రాంతాలు, సంస్థాపనల వద్ద నిరంతర నిఘా కొనసాగుతోందని అధికారులు వెల్లడించారు. ఆధునిక భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా అప్రమత్తతను మరింత పెంచుతున్నట్లు తెలిపారు.
మాక్ డ్రిల్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో స్పందన వేగాన్ని, సమన్వయాన్ని, భద్రతా సన్నద్ధతను అంచనా వేసినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రజల భద్రతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తూ ఇలాంటి విన్యాసాలను నిరంతరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, కీలక సంస్థల భద్రతే ప్రధాన లక్ష్యంగా మల్కాజిగిరి పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని అధికారులు స్పష్టం చేశారు. భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు సురక్షిత వాతావరణం కల్పించేందుకు అన్ని చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు.

# మెట్రో సేవల మెరుగుదలకు చర్యలు

- ప్రయాణికుల సౌకర్యాలపై క్షేత్రస్థాయి పరిశీలన
- పది స్టేషన్ల అభివృద్ధికి కార్యాచరణ
- అదనపు ఎండీ అజిత్ రెడ్డి ఆదేశాలు



**హైదరాబాద్, జూలై 27 (మన విశ్వం ):** మెట్రో ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ అదనపు మేనేజింగ్ డైరెక్టర్ బి. అజిత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బేగంపేట్ నుంచి రాయదుర్గం వరకు మెట్రోలో ప్రయాణిస్తూ బేగంపేట్, అమీర్‌పేట్, రాయదుర్గం స్టేషన్లలోని వేదికలు, ప్రయాణికుల విభాగాలు, వీధి మట్టంలోని సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్వహణ బాధ్యతలు నిర్వహిస్తున్న సంస్థ ప్రతినిధులతో మాట్లాడి ప్రయాణికులకు అందుతున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ల వద్ద వీధి మట్టంలోని వాహన నిలిపే ప్రదేశాలను మరింత సమర్థంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బేగంపేట్, అమీర్‌పేట్, రాయదుర్గం స్టేషన్లలోని పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన మార్పులు చేయాలని అధికారులకు సూచించారు. స్టేషన్ల పరిసరాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణపై కూడా సమీక్ష నిర్వహించారు. మెట్రో స్తంభాల మధ్యనున్న మధ్య విభాగాల నిర్వహణలో మరింత మెరుగుదల అవసరమని అజిత్ రెడ్డి పేర్కొన్నారు. సంబంధిత నిర్వహణ సంస్థల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ పరిశుభ్రత, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా పనులు చేపట్టాలని ఆదేశించారు. రాయదుర్గం మెట్రో స్టేషన్ వద్ద ఆకాశ మార్గం, సమాచార సాంకేతిక సంస్థలకు అనుసంధాన మార్గాలు, మైండ్‌స్పేస్ కూడలి వద్ద ప్రయాణికుల రాకపోకలను పరిశీలించారు. రద్దీ సమయాల్లో ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా మరింత క్రమబద్ధమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్టేషన్ల కింద ఉన్న వాణిజ్య ప్రదేశాల నిర్వహణపై కూడా సమీక్ష నిర్వహించారు. ప్రయాణికుల సౌకర్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొంటూ ప్రతి స్టేషన్‌కు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. తొలి దశలో పది మెట్రో స్టేషన్లను ఎంపిక చేసి అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మిగిలిన స్టేషన్లను కూడా దశలవారీగా పరిశీలించి సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తామని వెల్లడించారు. ఈ పరిశీలనలో హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ ప్రధాన ఇంజనీర్ వై. సాయపా రెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీర్ కె. శ్యామ్ మోహన్, భద్రత విభాగం ప్రధాన నిర్వాహకుడు శ్రీనాథ్ రెడ్డి, ఉప పోలీసు అధికారులు జగన్నాథ్ రెడ్డి, శివ రామిరెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు. ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అదనపు మేనేజింగ్ డైరెక్టర్ బి. అజిత్ రెడ్డి సూచించారు.

## పదోన్నతులు పొందిన పోలీసులకు అభినందనలు



- బాధ్యతలు మరింత పెరిగాయని సూచన
- సీపీ రష్మి పెరుమాళ్ శుభాకాంక్షలు
- ప్రజాసేవలో మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపు

**సిద్దిపేట, జూలై 27 (మన విశ్వం):** సిద్దిపేట పోలీసు కమిషనర్ రష్మి పెరుమాళ్ పదోన్నతులు పొందిన పోలీసు అధికారులను అభినందించారు. సబ్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన పి. సత్యనారాయణ రెడ్డి, జి. రామ్ రెడ్డితో పాటు సహాయ సబ్ ఇన్‌స్పెక్టర్లుగా పదోన్నతి పొందిన ఈ. శైలూ, ఎన్. తిరుమల బాబు, ఎస్. శ్రీనివాస్, వి. మురళి, కె. మల్లేశంను ఆమె అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పదోన్నతి అనేది కేవలం హోదా పెరగడం మాత్రమే కాదని, ప్రజల పట్ల మరింత బాధ్యత పెరిగినట్లేనని రష్మి పెరుమాళ్ పేర్కొన్నారు. కొత్త బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రతి పోలీసు అధికారి లక్ష్యంగా ఉండాలని అన్నారు. చట్టవ్యవస్థ పరిరక్షణలో నిష్పాక్షికంగా వ్యవహరించాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సేవాభావంతో పనిచేస్తే ప్రజల విశ్వాసాన్ని మరింతగా పొందవచ్చని చెప్పారు. పదోన్నతి పొందిన అధికారులు తమ అనుభవాన్ని సమర్థంగా వినియోగించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ ధైర్యంగా విధులు నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమిష్టి కృషితోనే శాంతిభద్రతలను మరింత బలోపేతం చేయవచ్చని తెలిపారు.
పోలీసు శాఖలో ప్రతి పదోన్నతి సేవలకు లభించే గుర్తింపుతో పాటు కొత్త సవాళ్లను కూడా తీసుకువస్తుందని రష్మి పెరుమాళ్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతూ, పారదర్శకతతో విధులు నిర్వర్తించాలని అధికారులకు సూచించారు. ఉన్నతాధికారుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని కోరారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన అధికారులు పోలీసు శాఖ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అంకితభావంతో పనిచేస్తామని, విధి నిర్వహణలో అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూ పోలీసు శాఖ ప్రతిష్ఠను మరింత పెంచేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

# ప్రజావాణిలో వినతుల స్వీకరణ

- అభివృద్ధి పనులపై సమీక్ష
- పదేళ్ల భూ సమస్యకు పరిష్కారం
- కలెక్టర్‌కు గ్రామస్తుల సన్మానం



**ఆదిలాబాద్, జూలై 27 (మన విశ్వం ):** జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులు వెంటనే స్పందించి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం గ్రామ పంచాయతీల అభివృద్ధి, పాలనా పురోగతిపై మండల ప్రత్యేక అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు.
పాలనా వ్యవస్థలో జాప్యాలకు తావు లేకుండా ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామ స్థాయిలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, ప్రభుత్వ సేవలు సమర్థవంతంగా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా భీంపూర్ గ్రామానికి చెందిన భారే కళావతి తన కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలిశారు. దాదాపు పదేళ్లుగా పరిష్కారం కాకుండా ఉన్న తమ పట్టా భూమి సమస్యను అధికారులు పరిష్కరించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. సమస్య పరిష్కారంతో తమ కుటుంబానికి న్యాయం జరిగిందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత అని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి అర్హత మేరకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఆర్.ఎస్. చిత్రు, రాజేశ్వర్, ఏవో వర్ణ, జిల్లా పరిషత్ ప్రధాన కార్యనిర్వహణ అధికారి రవి, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజావాణి ద్వారా వచ్చిన వినతులను ప్రాధాన్యత ఆధారంగా పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- 95 శాతం ఎన్యూమరేషన్ పూర్తి
- సమన్వయంతో వంద శాతం లక్ష్యం
- రాజకీయ పార్టీలకు కలెక్టర్ సూచనలు




**నారాయణపేట, జూలై 27 (మన విశ్వం ):** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా చేపట్టిన ఓటరు ఎన్యూమరేషన్ పత్రాల సేకరణను సమన్వయంతో పూర్తి చేసి వంద శాతం లక్ష్యాన్ని సాధించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. జిల్లాలో ఇప్పటికే దాదాపు 95 శాతం ఎన్యూమరేషన్ పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్యూమరేషన్ పత్రాల సేకరణ అనంతరం ఓటరు జాబితా హేతుబద్ధీకరణ ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. మిగిలిన ఐదు శాతం ఓటర్లలో కొందరి పేర్లు రెండు ప్రాంతాల్లో నమోదై ఉండే అవకాశం ఉందని, వారు తమ ఓటు ఎక్కడ కొనసాగించాలనే అంశంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఒక ఓటరుకు ఒకే చోట మాత్రమే ఓటు హక్కు ఉండాలని, రెండు ప్రాంతాల్లో పేరు కొనసాగడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేశారు.
ఓటర్లు తమ ఓటు కొనసాగించదలిచిన ప్రాంతాన్ని నిర్ణయించి, మరో ప్రాంతంలోని ఓటును రద్దు చేసుకునేందుకు సంబంధిత బూత్ స్థాయి అధికారికి సమాచారం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అనంతరం ప్రస్తుతం ఓటు కొనసాగించాలనుకుంటున్న పోలింగ్ కేంద్రానికి చెందిన బీఎల్‌వోకు ఎన్యూమరేషన్ పత్రాలను పూర్తి చేసి సమర్పించాలని తెలిపారు. ఈ ప్రక్రియను ఆలస్యం చేయకుండా పూర్తి చేయడం ద్వారా ఓటరు జాబితాలో పొరపాట్లకు అవకాశం ఉండదని పేర్కొన్నారు. రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు తమ పరిధిలో ఇంకా ఎన్యూమరేషన్ పత్రాలు సమర్పించని ఓటర్లను గుర్తించి వారికి అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు తమ వివరాలను సకాలంలో నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు. బీఎల్‌వోలు, బీఎల్ఏలు పరస్పర సమన్వయంతో పనిచేస్తే మిగిలిన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయవచ్చని తెలిపారు. ఓటరు జాబితా ఖచ్చితత్వం ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హ నమోదులను తొలగించే ప్రక్రియలో అధికారులు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి దశలో పారదర్శకత పాటిస్తూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీఆర్వో రాజేశ్వరి, సీ సెక్షన్ అధికారి జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు అబ్దుల్ సలీమ్, కెంచి శ్రీను, మహమ్మద్ సలీమ్, వెంకట్రాం రెడ్డి, రాఘవ చౌదరి, కెంచి నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సమయానికి పూర్తి చేసి జిల్లాలో వంద శాతం లక్ష్యాన్ని సాధించేందుకు అన్ని వర్గాలు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక పిలుపునిచ్చారు.

## ఎస్ఎస్‌కె సేవా సమాజ్‌కు కొత్త నాయకత్వం




- ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న కొండా సురేఖ
- నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు
- సమాజ సేవకు అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్ష

**వరంగల్, జూలై 27 (మన విశ్వం ):** వరంగల్‌లోని ఎస్ఎస్‌కె (క్షత్రియ) సేవా సమాజ్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి పదవీకాలం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులను మంత్రి అభినందించారు. సమాజ సేవను ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని సూచించారు. సమాజ అభివృద్ధికి సంస్థలు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. ప్రజా సేవలో సామాజిక సంస్థల పాత్ర ఎంతో కీలకమని కొండా సురేఖ అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని, సమాజంలోని అన్ని వర్గాలకు ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సంస్థలు సేవా దృక్పథంతో పనిచేసినప్పుడే సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావడం సాధ్యమవుతుందని తెలిపారు. నూతన పాలకవర్గం ఐకమత్యంతో పనిచేస్తూ సంస్థ ప్రతిష్ఠను మరింత పెంచాలని ఆకాంక్షించారు. విద్య, వైద్యం, సామాజిక సంక్షేమం వంటి రంగాల్లో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించాలని మంత్రి సూచించారు. ప్రజల్లో సేవాభావాన్ని పెంపొందిస్తూ సంస్థ అభివృద్ధికి కృషి చేయాలని పాలకవర్గ సభ్యులను కోరారు. నూతన పాలకవర్గం సమాజ సేవలో ఆదర్శంగా నిలిచి సంస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తుందనే ఆశాభావాన్ని కొండా సురేఖ వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, సభ్యులు, ప్రముఖులు పాల్గొని నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# మాదకద్రవ్యాల కేసులపై సమీక్ష

- పరారీలో ఉన్న నిందితుల అరెస్టుకు ఆదేశం
- డీ-అడిక్షన్ కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సమీక్ష




**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 27 (మన విశ్వం):** మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించి నమోదైన కేసుల దర్యాప్తును వేగవంతం చేయడంతో పాటు పరారీలో ఉన్న నిందితులను త్వరితగతిన అరెస్టు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో మాదకద్రవ్యాల నిరోధక చర్యలు, కేసుల పురోగతి, ఆర్థిక దర్యాప్తు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఎన్డీపీఎస్ చట్టం కింద నమోదైన ప్రతి కేసును క్షుణ్ణంగా దర్యాప్తు చేసి నిందితులపై చట్టపరమైన చర్యలు వేగంగా పూర్తి చేయాలని ఎస్పీ సూచించారు. కేసుల దర్యాప్తులో ఎలాంటి జాప్యానికి తావు లేకుండా ఆధారాలను పటిష్టంగా సేకరించి న్యాయస్థానాల్లో సమర్థవంతంగా ప్రవేశపెట్టాలని అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు.
పరారీలో ఉన్న నిందితులను గుర్తించి వెంటనే అరెస్టు చేయాలని, వారి కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. మాదకద్రవ్యాల వ్యాపారానికి సంబంధించిన ఆర్థిక లావాదేవీలపై కూడా సమగ్ర దర్యాప్తు నిర్వహించి, అక్రమ సంపాదనకు సంబంధించిన వివరాలను వెలికితీయాలని అధికారులకు ఆదేశించారు. మాదకద్రవ్యాల వినియోగదారులను గుర్తించి వారికి అవసరమైన పునరావాసం, వ్యసన విముక్తి సేవలు అందించే దిశగా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవాలని సమావేశంలో సూచించారు. వ్యసనానికి బానిసైన వారిని సమాజంలో తిరిగి సాధారణ జీవితం గడిపేలా డీ-అడిక్షన్ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని పేర్కొన్నారు.
యువతలో మాదకద్రవ్యాల వినియోగాన్ని నిరోధించేందుకు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఎస్పీ సూచించారు. విద్యాసంస్థలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని చెప్పారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో మాదకద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన కేసుల పురోగతి, ఆర్థిక దర్యాప్తు, పరారీలో ఉన్న నిందితుల అరెస్టు, వ్యసన విముక్తి కార్యక్రమాల అమలుపై అధికారులు నివేదికలు సమర్పించారు. చట్ట అమలులో రాజీ లేకుండా వ్యవహరిస్తూ మాదకద్రవ్యాల నిర్మూలనకు జిల్లా పోలీసు యంత్రాంగం సమిష్టిగా కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు.

# ప్రజావాణి వినతులకు ప్రాధాన్యం

- సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు
- అధికారులకు కలెక్టర్ ఆదేశాలు
- ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు



**భద్రాద్రి కొత్తగూడెం, జూలై 27 (మన విశ్వం ):** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని నిర్దేశిత గడువులోగా పరిష్కరించి ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించి సమస్యలను అడిగి తెలుస ుకున్నారు. ఈ సందర్భంగా భూ వివాదాలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, మౌలిక వసత ులు, సామాజిక భద్రతకు సంబంధించిన అనేక సమస్యలను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్ సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖలకు వెంటనే పంపిస్తూ త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ప్రజావాణి ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేసే విశ్వసనీయ వేదిక అని కలెక్టర్ అంకిత్ పేర్కొన్నారు. ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యానికి తావు లేకుండా అధికారులు పనిచేయాలని స్పష్టం చేశారు. నిర్ణీత గడువులో సమస్యలు పరిష్కరించడం ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం మరింత పెరుగుతుందని అన్నారు. తక్షణమే పరిష్కరించగల అంశాలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని, క్లిష్టమైన సమస్యలపై నిరంతర సమీక్ష నిర్వహించి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజల వినతులు పెండింగ్‌లో ఉండకుండా ప్రతి శాఖ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని ఆదేశించారు.శాఖల మధ్య సమన్వయం పెరిగితే ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన ప్రతి వినతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ ఫలితాలు కనిపించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రజలు తమ వినతులతో పాటు అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే పరిష్కార ప్రక్రియ మరింత వేగవంతమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రజావాణిలో అందిన ప్రతి వినతిని బాధ్యతాయుతంగా పరిష్కరించి ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని అధికారులకు ఆదేశించారు.

# ప్రజావాణి అర్జీలకు ప్రాధాన్యం

- 410 దరఖాస్తుల స్వీకరణ
- ఔట్‌సోర్స్ ఉద్యోగులకు సకాలంలో వేతనాలు
- జిల్లా అధికారులకు కలెక్టర్ ఆదేశం



**జనగామ, జూలై 27 (మన విశ్వం ):** ప్రజావాణికి వచ్చే అర్జీలను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్‌షాలోంతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 410 అర్జీలు అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలు క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని ఆదేశించారు.ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఔట్‌సోర్స్ ఉద్యోగుల వేతనాలపై కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. ఔట్‌సోర్స్ ఉద్యోగులకు ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు అందేలా అన్ని శాఖలు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వేతనాల చెల్లింపులో ఆలస్యం జరగకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. జిల్లాలో ఔట్‌సోర్స్ ఉద్యోగుల నిర్వహణకు ప్రత్యేక విధానాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగుల నియామకాలు, వివరాల నిర్వహణ, హాజరు నమోదు, వేతన బిల్లుల తయారీ, చెల్లింపుల్లో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ విధానం ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా నిలుస్తోందని చెప్పారు.ప్రతి శాఖ అధికారి తమ పరిధిలోని ఔట్‌సోర్స్ ఉద్యోగుల వేతన బిల్లులను నిర్ణీత గడువులోగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్థిక, పరిపాలనా కారణాలతో ఉద్యోగులు ఇబ్బందులు పడకుండా అన్ని శాఖలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ భాస్కర్, గృహ నిర్మాణ శాఖ పీడీ మాత్రు నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రజావాణి అర్జీల పరిష్కారం, ఔట్‌సోర్స్ ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు సూచించారు.

# ప్రజావాణి అర్జీలపై కలెక్టర్ ఆదేశం

- 52 ఫిర్యాదులు స్వీకరణ
- పెండింగ్ లేకుండా పరిష్కారానికి సూచన
- అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి



**గద్వాల్, జూలై 27 (మన విశ్వం):** ప్రజావాణికి వచ్చే అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని గద్వాల్ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, శిక్షణ ఉప కలెక్టర్ రాజ్‌కుమార్‌తో కలిసి ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ వారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 52 ఫిర్యాదులు అందినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను వినతిపత్రాల రూపంలో సమర్పించారని పేర్కొన్నారు. ప్రతి అర్జీని సంబంధిత శాఖ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

జిల్లా ప్రజావాణితో పాటు ముఖ్యమంత్రి ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. పూర్తిస్థాయిలో పరిష్కారం కాని అర్జీలను గుర్తించి వాటిని ఆలస్యం లేకుండా పరిష్కరించాలని చెప్పారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారంలో జాప్యం జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.

ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు సమర్థవంతమైన వేదికగా నిలుస్తోందని కలెక్టర్ అన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యంగా తీసుకుని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మరోసారి స్పష్టం చేశారు.

# విత్తన మేళాకు శ్రీకారం

- రైతులతో మమేకమైన కార్యదర్శి
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై సూచనలు
- నీటి సంరక్షణకు ప్రాధాన్యం




**రంగారెడ్డి, జూలై 27 (మన విశ్వం ):** వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్రమోహన్ ఫరూక్‌నగర్ మండలం వెల్జెర్ల గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన విత్తన మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విత్తన ప్రదర్శన స్టాల్స్‌ను పరిశీలించి రైతులతో ముచ్చటించారు. నాణ్యమైన విత్తనాల వినియోగంతో మెరుగైన దిగుబడులు సాధించాలని రైతులకు సూచించారు. అనంతరం కంది--మొక్కజొన్న అంతరపంట సాగు చేస్తున్న రైతు పొలాన్ని సందర్శించి పంట పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంతరపంటల సాగు వల్ల రైతులకు ఆదాయ భద్రతతో పాటు వాతావరణ పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొనే అవకాశం ఉంటుందని తెలిపారు. పంటల ఎంపికలో స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.

ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే కంది, పెసర, మినుము, కూరగాయల వంటి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని కె. సురేంద్రమోహన్ సూచించారు. వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగు విధానాల్లో మార్పులు చేసుకోవడం ద్వారా నష్టాలను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. నీటి వసతి అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. అలాగే ప్రభుత్వం కోల్డ్ స్టోరేజ్, ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. రైతులు ఈ అవకాశాలను వినియోగించుకుని తమ ఉత్పత్తులకు అదనపు విలువను సృష్టించుకోవాలని కోరారు.

వ్యవసాయంలో నీటి సంరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొంటూ ఇంకుడు గుంతలు వంటి నీటి సంరక్షణ పద్ధతులను విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. వర్షపు నీటిని సమర్థంగా నిల్వ చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించవచ్చని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను కె. సురేంద్రమోహన్ ఆదేశించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


# పెద్ది సుదర్శన్‌ను పరామర్శించిన కేటీఆర్



- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆస్పత్రి సందర్శన
- ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్న నేతలు
- కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన కేటీఆర్
- మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు విజ్ఞప్తి

**హైదరాబాద్, జూలై 27 (మన విశ్వం ):** సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకుని, అందుతున్న వైద్య సేవల వివరాలను పరి శీలించారు. కేటీఆర్‌తో పాటు మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, వి. శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు ఆస్పత్రిని సందర్శించారు. అనం తరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులను కలిసి వారికి ధైర్యం చెప్పారు. ఇప్ప టివరకు అందించిన చికిత్సకు సంబంధించిన వివరాలను వైద్యులు కేటీఆర్‌కు వివరించారు. ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని, అవసరమైన వైద్య సేవలను అందిస్తున్నామని వైద్య బృందం తెలిపింది. పెద్ది సుదర్శన్ రెడ్డికి అత్యుత్తమ వైద్యం అందేలా అన్ని చర్యలు తీసుకోవాలని కేటీఆర్ వైద్యులను కోరారు. చికిత్సలో ఎలాంటి లోటు లేకుండా అవసరమైన సదుపాయాలన్నీ కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు రావాలని కేటీఆర్ ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, పార్టీ అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆస్పత్రి ప్రాంగణంలో బీఆర్ ఎస్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయన త్వరగా కోలుకోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు.

# నోరు, దంతాల సమస్యలు ఉన్నవారు వీటిని ఉపయోగించండి..



మన నోటి ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యానికి అద్దం పడుతుంది. దంతాలు బలహీనపడటం, పిప్పి దంతాలు, దంతాలపై మరకలు, దంతాల సున్నితత్వం (టూత్ సెన్సిటివిటీ) వంటి సమస్యలు చాలా మందిలో కనిపిస్తున్నాయి. ముఖ్యంగా చల్లని లేదా వేడి ఆహారం తిన్నప్పుడు దంతాలలో ఒక్కసారిగా నొప్పి లేదా జలదరింపు అనిపించడం దంతాల సున్నితత్వానికి సంకేతం. అయితే కొన్ని సాధారణ జాగ్రత్తలను పాటించడం ద్వారా ఈ సమస్యను తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అమ్లం (ఆసిడిటీ) ఎక్కువగా ఉండే ఆహారాలు, పానీయాలను అధికంగా తీసుకోవడం తగ్గించాలి. ఇవి దంతాలపై ఉండే ఎనామెల్‌ను క్రమంగా దెబ్బతీసి సున్నితత్వాన్ని పెంచే అవకాశం ఉంటుంది. అలాగే ఇలాంటి ఆహారం తీసుకున్న వెంటనే కాకుండా కనీసం 20 నిమిషాల తర్వాత దంతాలను తోమడం మంచిది. గ్యాస్ట్రిక్ సమస్యలు లేదా యాసిడ్ రిఫ్లక్స్‌తో బాధపడేవారు వాటికి సరైన చికిత్స తీసుకోవాలి. కడుపులోని ఆమ్లం తరచూ నోటిలోకి రావడం వల్ల దంతాలలోని ఖనిజాలు తగ్గి, ఎనామెల్ దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. దీంతో దంతాల సున్నితత్వం మరింత పెరుగుతుంది.

గ్రీన్ టీ..గ్రీన్ టీ తాగడం కూడా దంతాల ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం గ్రీన్ టీలో ఉండే కొన్ని సమ్మేళనాలు దంతాల సున్నితత్వాన్ని తగ్గించడంలో సహాయపడే అవకాశం ఉంటుందని పరిశోధకులు చెబుతున్నారు. ఉప్పు కలిపిన గోరువెచ్చని నీటితో నోరు పుక్కిలించడం కూడా ఉపయోగకరంగా ఉంటుంది. ఇది నోటిలోని పీహెచ్ స్థాయిని సమతుల్యం చేయడంలో సహాయపడి, బ్యాక్టీరియా పెరుగుదలను తగ్గించడంలో తోడ్పడుతుంది. దంతాలను తెల్లగా మార్చే (టీత్ వైటెనింగ్) ఉత్పత్తులు లేదా ఆల్కహాల్ అధికంగా ఉండే మౌత్‌వాష్‌లను తరచూ ఉపయోగించడం తగ్గించాలి. ఇవి కొందరిలో దంతాల సున్నితత్వాన్ని మరింత పెంచే అవకాశం ఉంటుంది. అవసరమైతే సహజ పదార్థాలతో తయారైన ఉత్పత్తులను మాత్రమే ఉపయోగించడం మంచిది.

లవంగాలు..

లవంగం లేదా లవంగ నూనె కూడా దంతాల సున్నితత్వం వల్ల వచ్చే అసౌకర్యాన్ని తాత్కాలికంగా తగ్గించడంలో ఉపయోగపడుతుంది. లవంగంలో ఉండే సహజ సమ్మేళనాలు నొప్పిని తగ్గించే లక్షణాలను కలిగి ఉంటాయి. దంతాల సున్నితత్వం తరచూ వేధిస్తుంటే లేదా నొప్పి ఎక్కువగా ఉంటే ఇంటి చిట్కాలపై మాత్రమే ఆధారపడకుండా దంత వైద్యుడిని సంప్రదించడం అవసరం. సరైన కారణాన్ని గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా సమస్య మరింత తీవ్రమవకుండా నివారించవచ్చని నిపుణులు తెలియజేస్తున్నారు

# పిల్లలకు వారానికి ఒక్కసారైనా చేపలను తినిపించాలి..



చేపలను వారానికి కనీసం ఒక్కసారైనా తినే పిల్లల్లో మేధో సామర్థ్యం మెరుగ్గా ఉండటంతోపాటు మంచి నిద్ర కూడా లభిస్తుందని ఓ అధ్యయనం వెల్లడించింది. పిల్లల మెదడు అభివృద్ధిలో సమతుల్య ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఆహారాలను చిన్నప్పటి నుంచే అలవాటు చేయడం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత, నేర్చుకునే సామర్థ్యం పెరిగే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. జర్నల్ సైంటిఫిక్ రిపోర్ట్స్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. వారానికి కనీసం ఒకసారి చేపలు తినే పిల్లలు ఐక్యూ పరీక్షల్లో మెరుగైన మార్కులు సాధించే అవకాశముందని గుర్తించారు. అలాగే చేపలను ఎక్కువగా తినే పిల్లల్లో నిద్ర సంబంధిత సమస్యలు కూడా తక్కువగా కనిపించాయని పరిశోధకులు వెల్లడించారు. చేపల వినియోగం నిద్ర నాణ్యతను మెరుగుపరచడం ద్వారా మెదడు పనితీరుపై సానుకూల ప్రభావం చూపిస్తుందని అధ్యయనం సూచిస్తోంది.

మెదడు అభివృద్ధికి..చేపలతోపాటు కొన్ని ఇతర ఆహారాలు కూడా పిల్లల మెదడు అభివృద్ధికి తోడ్పడతాయి. గింజలు, నట్స్‌లో మెదడు ఆరోగ్యానికి అవసరమైన అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా గుమ్మడికాయ గింజల్లో ఉండే జింక్ జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అక్రోట్స్‌లో ఉండే ఒమెగా3 ఫ్యాటీ యాసిడ్లు మెదడు పనితీరును సమర్థవంతంగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు వంటి బెర్రీ పండ్లు కూడా మెదడు పనితీరును మెరుగుపరచడంలో ఉపయోగపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. వీటిని క్రమం తప్పకుండా ఆహారంలో చేర్చడం వల్ల పిల్లల ఆలోచనా సామర్థ్యం, జ్ఞాపకశక్తి మెరుగుపడే అవకాశం ఉంటుంది.ఆకుకూరలు కూడా..

ఆకుకూరలు పిల్లలకు అంతగా నచ్చకపోయినా, వాటితో రుచికరమైన వంటకాలు తయారు చేసి ఆహారంలో చేర్చడం మంచిది. వీటిలో ఉండే ఐరన్, విటమిన్ ఇ, విటమిన్ కె, విటమిన్ అవసరమవుతాయి.

## భగవద్గీత 4వ అధ్యాయం పారాయణం చేస్తే పాపాలు తొలగుతాయా రేగి చెట్లుగా మారిన అప్సరసలకు శాపవిమోచనం ఎలా కలిగింది?



: శ్రీకృష్ణ పరమాత్మ మానవాళికి అందించిన దివ్య సందేశం భగవద్గీత. కురుక్షేత్ర సంగ్రామంలో నిర్వేదంతో ఉన్న అర్జునునికి కర్తవ్య బోధ చేస్తూ శ్రీకృష్ణుడు ప్రవచించిన దివ్య ప్రవచనమే భగవద్గీత! భగవద్గీతలోని ప్రతి అక్షరం పుణ్యప్రదమైనదే. విశేషించి గీతలోని నాల్గో అధ్యాయం విశేష ఫలదాయకం. ఘోరమైన శాపాలను కూడా తొలగించే శక్తి ఈ పారాయణకు ఉంది. భగవద్గీతలోని నాలుగో అధ్యాయం పారాయణం వల్ల కలిగే ఫలం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

### ఈ పారాయణం మహిమాన్వితం

భగవద్గీతలోని పరమ పవిత్రమైన నాలుగో అధ్యాయం గురించి, ఈ అధ్యాయం పారాయణ గురించి పద్మ పురాణంలో ఈ విధంగా వివరించి ఉంది. అదేంటో చూద్దాం.

### భరతుని కథ

పూర్వం వారణాసిలోని విశ్వేశ్వరుని ఆలయంలో భరతుడు అనే మహా నీయుడు భగవద్గీత నాలుగో అధ్యాయనాన్ని ప్రతినిత్యం శ్రద్ధాభక్తులతో పారాయణం చేస్తూ ఉండేవాడు. ఆ పారాయణ ఫలంగా అతడు పవిత్రుడై, కష్టనష్టాలను, సుఖదుఃఖాలను సమభావంతో స్వీకరిస్తూ, సమబుద్ధితో అనుభవిస్తూ ఉండే వాడు. ఒకసారి ఆతడికి మహాత్ములను సంద ర్శించాలనే కోరిక కలిగి వారు నివసించే ప్రదేశాలు వెతుక్కుంటూ పర్యటనకు బయల్దేరాడు.

### కన్యలుగా మారిన రేగుచెట్లు

ఒకరోజు భరతుడు ప్రయాణం చేసే మార్గంలో ఒక చోట సంధ్యా సమయం కాగా అక్కడున్న రెండు పెద్ద రేగి చెట్ల కింద విశ్రమించి, నిత్యం తాను పారాయణ చేసే భగవద్గీత నాలుగో అధ్యాయాన్ని ప్రతి రోజు మాదిరి పారాయణ చేశాడు. బయల్దేరే సమయంలో తన ముందు రాలిన రెండు రేగి పండ్లను తన సంచిలో వేసుకుని బయల్దేరాడు. అయితే ఇక్కడ ఒక చిత్రం జరిగింది. ఆ రెండు రేగి చెట్లూ ఐదు రోజుల్లో ఎండిపోయాయి. వాటిలోని జీవులు ఒక ఇంట ఇద్దరు బాలికలుగా జన్మించారు. అంతేకాదు వారికి పూర్వ జన్మ జ్ఞానం కలిగింది. ఒకమారు ఏదో పని మీద వెళ్తున్న భరతుడు మరో ఊరిలో ఉన్న వారి ఇంట విడిది చేశాడు. వారు భరతునికి అర్ఘ్యపాద్యాదులిచ్చి తమ పూర్వ జన్మ వృత్తాంతం ఆయనకు ఇలా చెప్పసాగారు.

### కన్యల పూర్వజన్మ వృత్తాంతం

ఒకప్పుడు గోదావరీ తీరాన సత్యతవుడు అనే యోగిపుంగవుడు ఘోర తపస్సు చేస్తూ ఉండేవాడు. ఇంద్రుడు అతడి తపస్సుకు భయపడి తనకు పదవీ భంగం కలుగుతుందేమోనని ఇద్దరు అప్సరసలను ఆ సత్యతవుని తపస్సు భంగం చేయడానికి పంపాడు. తమ ప్రభువైన ఇంద్రుని ఆజ్ఞ మేరకు వారు సత్యతవుడు తపస్సు చేస్తున్న ప్రదేశానికి చేరుకుని తపస్సుకు భంగం కలిగించేందుకు ప్రయత్నించారు.

### అప్సరసలను శపించిన మహర్షి

అప్పుడు సత్యతవుడు కోపించి వారిద్దరినీ గంగా తీరంలో రేగి చెట్లు కమ్మని శపించాడు. దానితో వారిరువురూ తాము తమ ప్రభువైన ఇంద్రుని ఆజ్ఞ మేరకు అక్కడకు వచ్చామని శాప విమోచనం కలిగించమని కోరారు. దానితో ఆయన శాంతించి, భరతుడనే మహనీయుడు మీ చెట్ల నీడన కూర్చుండి భగవద్గీత నాలుగో అధ్యాయం పారాయణ చేసినప్పుడు అది విని మీరు పూర్వజన్మ జ్ఞానం కలిగిన బాలికలుగా జన్మిస్తారు. మీ వృత్తాంతాన్ని భరతునికి చెప్పి ప్రతి రోజు పారాయణ చేస్తుంటే, క్రమంగా మీరు మీ నిజ స్వరూపాలు పొంది స్వర్గానికి చేరుకోగలరని శాపవిమోచనం వివరించాడు.

భరతునికి ప్రణమిల్లిన అప్సరసలు

అప్పుడు ఆ బాలికలు భరతునితో "ఓ మహానుభావా! మీరు రేగి చెట్లుగా ఉన్న మా నీడన చేరి నాలుగో అధ్యాయం పారాయణ చేశారు. అది విన్న కొద్ది రోజులకు మేము ఆ రూపాన్ని వదలి ఇలా బాలికలుగా మారాం అని చెప్పి ఆయనకు ప్రణమిల్లారు. ఆ తర్వాత వారు నిత్యం భగవద్గీతలోని నాలుగో అధ్యాయం పారాయణ చేసి ఆ పుణ్యఫలంతో తిరిగి అప్సరసలుగా మారి ఇంద్ర లోకం వెళ్లిపోయారు. ఇలా భగవద్గీత నాలుగో అధ్యాయాన్ని పఠించినవారు మానవులైనా, వృక్షాదులైనా దోష విఅప్పుడు సత్యతవుడు కోపించి వారిద్దరినీ గంగా తీరంలో రేగి చెట్లు కమ్మని శపించాడు. దానితో వారిరువురూ తాము తమ ప్రభువైన ఇంద్రుని ఆజ్ఞ మేరకు అక్కడకు వచ్చామని శాప విమోచనం కలిగించమని కోరారు. దానితో ఆయన శాంతించి, భరతుడనే మహనీయుడు మీ చెట్ల నీడన కూర్చుండి భగవద్గీత నాలుగో అధ్యాయం పారాయణ చేసినప్పుడు అది విని మీరు పూర్వజన్మ జ్ఞానం కలిగిన బాలికలుగా ముక్తి పొందుతారు అని పద్మ పురాణం నాలుగో అధ్యాయాన్ని పారాయణ చేసి సకల శుభాలు పొందుదాం.జై శ్రీకృష్ణ!ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసి చాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## అందరూ సమానమే అని చాటిచెప్పే 'మేల్‌మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం'- నెలసరి సమయంలోనూ అమ్మవారిని పూజించొచ్చు!





సృ ష్టికి మూలం ఆది పరాశక్తి. ఈ తల్లి దృష్టిలో అందరూ సమానమే! కులమత భేదాలు, స్త్రీ పురుష లింగ, వయో భేదాలు లేకుండా అందరినీ సమదృష్టితో ఆదరించే కరుణామయి. ఈ వాస్తవాన్ని అందరికీ చాటి చెప్పాలనే స్ఫూర్తితో రూపుదిద్దుకున్న ఆలయమే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం. ఎరుపు రంగు వస్త్రాలు ధరించి, నిరంతరం 'ఓం శక్తి' అంటూ అమ్మవారిని ధ్యానించే భక్తులతో ఎల్లప్పుడూ కిటకిటలాడుతుండే ఈ ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రం ఎక్కడుంది?తమిళనాడు రాష్ట్రంలోని చెంగల్పట్టు జిల్లాలో మేల్ మరువత్తూర్ క్షేత్రం ఉంది. ఈ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి పీఠాన్ని బంగారు అడిగళార్ అనే స్వామిజి నిర్మించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఒకానొకప్పుడు ఈ క్షేత్రంలో 21 మంది సిద్ధపురుషులు జీవసమాధి పొందార ంట! అందుకే ఈ క్షేత్రానికి సిద్ధర్ క్షేత్రమని పేరు వచ్చింది.

### స్వయంభువుగా కొలువైన పరాశక్తి

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో ఆది పరాశక్తి సహస్రదళ పద్మంపై కొలువుదీరి భక్తులను అనుగ్రహిస్తోంది. భక్తుల సకల మనోభీష్టాలు నెరవేర్చడంతో పాటు ఆత్మజ్ఞానాన్ని కూడా ప్రసాదించే ఈ తల్లి కులమత భేదాలకు అతీతంగా అందరినీ సమానంగా అనుగ్రహిస్తుంది. దుర్గ, పార్వతి, సరస్వతి, మహాలక్ష్మి రూపాల్లో జగన్మాత పూజలందుకుంటున్న ఈ క్షేత్రంలో ఆదిపరాశక్తి స్వయంభువుగా కొలువై ఉండడం విశేషం.

### ఆలయ స్థల పురాణం

ప్రస్తుతం ఆలయం ఉన్న ప్రదేశంలో ఒకప్పుడు పెద్ద వేప చెట్టు ఉండేది. కొన్ని రోజులకు వేప చెట్టు నుంచి పాలు కారుతుండేవి. స్థానికులు కొంతమంది ఆ పాలను రుచి చూస్తే అవి తియ్యగా ఉన్నాయి. అంతేకాదు ఆ పాలు సేవించిన వారికి దీర్ఘకాలిక అనారోగ్యాలు సైతం నయమయ్యాయంట! ఈ విషయం చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా వ్యాపించడంతో భక్తులు తండోపతండాలుగా రావడం మొదలు పెట్టారు. వచ్చిన భక్తులు ఈ వేపచెట్టు పాలను తీర్థంగా స్వీకరిస్తూ, వేపచెట్టును పూజించడం మొదలు పెట్టారు.

### తుఫానుకు కూలిన వేపచెట్టు

కొంతకాలానికి ఒక భయంకరమైన తుఫాను వచ్చి ఈ భారీ వేప చెట్టు వేళ్లతో సహా పెకిలించు కుని రావడంతో ఆ చెట్టుకింద భూగర్భంలో ఉన్న అమ్మవారి విగ్రహం బయట పడిందట!

### బంగారు అడిగళార్

ఆ సమయంలో ఆ ప్రాంతంలో లెక్కల టీచర్?గా పనిచేస్తున్న బంగారు అడిగళార్ అనే వ్యక్తి దేవి రూపాన్ని ఆది పరాశక్తిగా గుర్తించి, ప్రతిష్ఠించి ఆరాధించి శాస్త్రోక్తంగా పీఠాన్ని స్థాపించి పూజలు ప్రారంభించారు. అప్పటి నుంచి భక్తులు దేవిని ఆరాధించడంతోపాటు బంగారు అడిగళార్?ను 'బంగారు అమ్మ' అని పిలుస్తూ భక్తితో సేవించసాగారు.

### ఆలయ విశేషాలు

మేల్ మరువత్తూర్ సిద్ధర్ క్షేత్రంలో వెలసిన ఆది పరాశక్తి ధ్యానానికి ప్రతీక. జగన్మాత జ్ఞానముద్రతో దర్శనమిచ్చే ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహాల స్థానంలో సప్తకన్నియర్ పేరుతో పరాశక్తి పరివార దేవతలైన సప్తమాతృకల ఆలయం ఉంటుంది. ఇక్కడ ఆది పరాశక్తి స్వయంభువు అయినా, గణపతి స్థపతి తయారు చేసిన దేవి విగ్రహాన్ని కూడా భక్తులు దర్శించుకుంటారు.

### అందరికీ ఒకటే దర్శనం

అమ్మవారి సమక్షంలో అందరూ సమానమే అని తెలపడానికి ఈ ఆలయంలో అందరికీ సర్వదంర్శనమే ఉంటుంది. అలాగే కులమతాలతో సంబంధం లేకుండా ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు అమ్మవారిని పూజించుకోవచ్చు.

### నెలసరి సమయంలోను పూజించవచ్చు

సాధారణంగా మహిళలు నెలసరి సమయంలో దేవతారాధనకు, పూజకు దూరంగా ఉండటం సాధారణం. కానీ ఈ ఆలయంలో మహిళలు అమ్మవారిని నెలసరి సమయంలో కూడా పూజించవచ్చు.

### పూజోత్సవాలు

మేల్ మరువత్తూర్ సిద్ధర్ ఆది పరాశక్తి ఆలయంలో ప్రతిరోజూ అభిషేకం, అర్చనలు జరుగుతాయి. ప్రతి మంగళవారం, అమావాస్య , పౌర్ణమి తిథుల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి.

### నిత్యాన్నదానం

ఆలయ ప్రాంగణంలో ప్రతిరోజూ నిత్యాన్నదానం జరుగుతుంది. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులు ఇక్కడ అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారు. అంతేకాదు ఈ దేవస్థానం ట్రస్టు తరఫున ఉచిత వైద్య సేవలు, విద్యా సేవలు నిర్వహిస్తున్నారు. మహిళలకు వృత్తి విద్యల్లో శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తున్నారు.

### ఇరుముడి దీక్ష

స్త్రీ పురుష భేదం లేకుండా ఎరుపు వస్త్రాలు ధరించి, శక్తి మాల దీక్షాధారణతో సమర్పించే ఇరుముడి ఉత్సవం చూసి తీరాల్సిందే!

### ఎలా చేరుకోవాలి?

చెన్నై నుంచి చెంగల్పట్టు మార్గంలో ఉండే ఈ ఆలయానికి చేరుకోవడానికి మేల్ మరువత్తూర్ రైల్వే నుంచి ప్రైవేటు వాహనాల్లో చేరుకోవచ్చు. దర్శించినంత మాత్రాన్నే అభీష్టాలు నెరవేర్చే మేల్ మరువత్తూర్ ఆది పరాశక్తి క్షేత్రాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

### ఓం శ్రీ మాత్రే నమః

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం

## కోపాన్ని ఆపుకోలేక పిల్లలను కొడుతున్నారా? - ఇలా ట్రై చేయండి!



పిల్లలు అల్లరి చేసినా, ఏదైనా పగలగొట్టిన లేదా పాడు చేసినా మనకు కోపం ముంచుకురావడం ఖాయం. ఒకవేళ చేసింది పెద్ద పొరపాటైతే కేవలం కోప్పడటంతో ఊరుకోకుండా ఒక దెబ్బ కూడా వేస్తాం. ఇంకొసారి అలా చేయకుండా ఉంటారని అనుకుంటాం. కానీ, పిల్లల మీద ప్రతికూల ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో అలా జరగకుండా ఉండాలంటే, ఇలా ప్రయత్నించి చూడాలని సూచిస్తున్నారు.మీ మాట వినట్లేదా? : పిల్లల్ని మనం ఒక రకంగా గాజు బొమ్మల్లానే పెంచుతాం. కాబట్టే, వాళ్లు వద్దు అని మొరాయిస్తూ ఉన్నా.. మనం మాత్రం వర్షం వస్తోంది జాకెట్ వేసుకో! చలేస్తోంది స్వెటర్ వేసుకో లేకుంటే జ్వరం, జలుబు వస్తాయని బలవంతంగా అయినా వేస్తాం. అయితే, పిల్లలు మనం చెప్పిన మాటలు వినకపోతే.. వదిలేయమంటున్నారు నిపుణులు. వర్షంలో తడిచినప్పుడో లేదా చలివేస్తున్నప్పుడో వాళ్లే మన దగ్గరకు వస్తారట. అప్పుడు చెప్పి చూడమని చెబుతున్నారు. ఎందుకంటే, పరిస్థితి అర్థమవుతుంది కదా వింటారట. అంతేకాదు, పిల్లలు చేసే పనులకు వాళ్లే పర్యవసానం అనుభవించాలనీ అర్థమవుతుందని వివరిస్తున్నారు.యువత నుంచి రాజకీయ నేతలు ఇష్టపడే "లినెన్ ఫ్యాషన్" – ఒరిజినల్ ఎలా గుర్తుపట్టాలో తెలుసుకోండి!'పావుగంట' ఫార్ములా! : కోపమొస్తే చీకటి గదిలో వేయాల్సిన పనిలేదు. ఓ మూల లేదా గదిలో ఎవరితోనూ మాట్లాడకుండా పావు గంట కూర్చోమనండి. గడువు కన్నా ముందే మాట్లాడితే సమయం పెరుగుతుందని చెప్పండి. వాళ్లలోనూ బాధ, కోపం వంటివి ఉంటాయట. అవి ఈ క్రమంలో నెమ్మదిస్తాయంటున్నారు నిపుణులు. పావుగంట పూర్తయ్యాక మీరే నెమ్మదిగా పరిస్థితిని విశ్లేషించి, అర్థమయ్యేలా చెబితే సరిపోతుందట.గోడలపై బొమ్మలు గీస్తున్నారా? : పిల్లలకి ఎన్ని పుస్తకాలైనా ఉండనీ, వారికి గోడలే కనిపిస్తాయి. ఇంకేం, ఉన్న రంగులన్నీంటితో బొమ్మలు గీసేస్తారు. కోపంతో వాళ్లపై అరిచినా తుడిచే కష్టం మాత్రం మీకు తప్పదు కదా! అయితే, ఈసారి అలా పాడుచేస్తే వాళ్లనే తుడవమనండి. ఇలా చేస్తే ఇంకోసారి అలా చేయారని నిపుణులు చెబుతున్నారు.మారాం చేసే పిల్లలు : కొంతమంది పిల్లలు అన్నం తినని మారాం చేస్తే, ఇంకొందరు ప్లేటు తోసేస్తారు. ఇలాంటప్పుడు వాళ్లతోనే నేల, టేబుల్ శుభ్రం చేయించాలంటున్నారు నిపుణులు. ఆ పూటకి బతిమాలి అన్నం పెట్టొద్దని చెబుతున్నారు. వారికి ఆకలిగా అనిపించినప్పుడు వాళ్లే అడుగుతారని తెలియజేస్తున్నారు. అలాగే, బొమ్మ విరగ్గొడితే వెంటనే కొనివ్వడం లాంటివి చేయొద్దట. ఏదైనా పని అప్పగించి, దాన్ని పూర్తి చేస్తేనే కొనివ్వాలని వివరిస్తున్నారు. అయితే, వయసుకి తగ్గవే ఇవ్వాలని తెలియజేస్తున్నారు. కొట్టకుండా, కోప్పడకుండా : టీవీ సమయంలో కోత వేయడం, పిల్లలకు నచ్చిన బొమ్మని మీ అధీనంలో ఉంచుకోవడం ఇలాంటి శిక్షలు వేయొచ్చంటున్నారు నిపుణులు. మళ్లీ వాళ్ల ప్రవర్తన బాగుంటేనే ఇస్తానని చెప్పమని చేస్తే, ఇంకొందరు ప్లేటు తోసేస్తారు. ఇలాంటప్పుడు వాళ్లతోనే నేల, టేబుల్ శుభ్రం ెబుతున్నారు. ఇవీ వాళ్లలో సానుకూల మార్పునే తెస్తాయట. అయితే, పిల్లలు చేసిన పొరపాటును బట్టి ఇలాంటి శిక్షణని ప్లాన్ చేయామని సూచిస్తున్నారు. మీరు కోరుకునేదీ వాళ్లలో మార్పునే కదా! దానికి దీర్ఘకాలం వాళ్లపై ప్రభావం చూపే కోప్పడటం, కొట్టడం వంటివే అవసరం లేదని సలహా ఇస్తున్నారు. ఆలోచన రేకెత్తించే ఇలాంటివీ ప్రయత్నించొచ్చని పేర్కొంటున్నారు.

## వర్షాకాలంలో గ్యాడ్జెట్స్ దెబ్బతినకుండా!




వర్షాకాలంలో తేమ, వర్షపు నీరు కారణంగా ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ దెబ్బతినే ప్రమాదం ఎక్కువ. మొబైల్స్, ల్యాప్?టాప్, టీవీ, కెమెరాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల్లో తేమ చేరితే సర్క్యూట్ బోర్డులపై ప్రభావం పడుతుందంటున్నారు నిపుణులు. దీంతో షార్ట్ సర్క్యూట్లు జరిగే ప్రమాదం ఉందట. ఈ క్రమంలో వర్షాకాలంలో గ్యాడ్జెట్స్ పాడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఇప్పుడు తెలుసుకుందాం!వానాకాలంలో తేమ అధికం : వర్షాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీంతో మొబైల్స్, ల్యాప్?టాప్, టీవీ, కెమెరాలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాల్లో తేమ చేరే ప్రమాదం ఉంటుందంటున్నారు నిపుణులు. దీనివల్ల సర్క్యూట్ బోర్డులపై ప్రభావం పడుతుందట. అలాగే, విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు హై వోల్టేజ్ వంటివి కూడా గ్యాడ్జెట్స్?ను ఎఫెక్ట్ చేస్తాయని చెబుతున్నారు. ఒకవేళ వర్షంలో తడిసినప్పుడు గ్యాడ్జెట్లలోకి నీరు చేరితే కాంపోనెంట్స్ తుప్పు పట్టడం, షార్ట్ సర్క్యూట్ అవ్వడం లాంటివి కూడా జరుగుతాయని తెలియజేస్తున్నారు. ధ్యానంతో దంపతుల మధ్య అనుబంధం! – రోజుకు 10 నిమిషాల పాటు ఇలా చేయండిఎలా జాగ్రత్త పడాలి? : ఒకవేళ స్మార్ట్?ఫోన్స్, ల్యాప్?టాప్??లను బయటకు తీసుకెళ్లే వాటర్ ప్రూఫ్ బ్యాగ్ లేదా కవర్?లో ఉంచాలని చెబుతున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తడిసిన చేతులతో డివైస్లను ముట్టుకోవద్దని హెచ్చరిస్తున్నారు. తడిగా ఉన్నప్పుడు ఫోన్, ల్యాప్?టాప్?, కెమెరా, బ్యాటరీ ఇలా దేనికి కూడా ఛార్జింగ్ పెట్టొద్దని సూచిస్తున్నారు. వాటిని పూర్తిగా ఆరనిచ్చిన తర్వాతే ఉపయోగించడం లేదా ఛార్జింగ్ పెట్టాలని తెలియజేస్తున్నారు. అయితే, తర్వగా డ్రై అవ్వడానికి హెయిర్ డ్రయర్ వంటివి వాడకూడదని అంటున్నారు. అవసరమైతే సర్వీస్ సెంటర్?కు తీసుకెళ్లడం మంచిదని పేర్కొంటున్నారు.ంప్యూటర్లు, రిఫ్రిజిరేటర్లకు సర్జ్ ప్రొటెక్టర్ యూపీఎస్ లాంటివి ఉపయోగించాలని సూచిస్తున్నారు. భారీగా ఉరుములు వస్తున్నప్పుడు కుదిరితే ప్లగ్స్ తీసేయడం ఇంకా మంచిదని సలహా ఇస్తున్నారు. అలాంటి సమయంలో ఏసీ, గీజర్, వాషింగ్ మిషన్ వాడకపోవడమే మేలట.

శుభ్రం చేసేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి : ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్?ను ఎప్పుటికప్పుడు పొడి, మృదువైన క్లాత్?తో శుభ్రం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. వెంటిలేషన్ భాగాల్లో దుమ్ము, తేమ, పేరుకుపోకుండా చూసుకోవాలని చెబుతున్నారు. వీలైతే ప్రతి మూడు నాలుగు రోజులకు ఒకసారి క్లీన్ చేయాలని అంటున్నారు. ఉపయోగించకుండా ఇంట్లో పాటించాల్సిన జాగ్రత్తలు : ఎలక్ట్రానిక్ పరికరాలను పొడి ప్రదేశంలోనే ఉంచాలట. కిటికి, మెయిన్ డోర్స్ ఇలా వర్షం నీరు వచ్చే ప్రదేశాల దగ్గర ఉంచకూడదని నిపుణులు చెబుతున్నారు. గదిలో గాలి సరిగా ఆడుతుందో లేదో చెక్ చేసుకోవాలంటున్నారు. ఎందుకంటే, వానాకాలంలో ఉరుములు, మెరుపులు, విద్యుత్ అంతరాయాలు ఎక్కువ ఉంటాయని తెలియజేస్తున్నారు. అందుకే, టీవీ, కంప్యూటర్లు, రిఫ్రిజిరేటర్లకు సర్జ్ ప్రొటెక్టర్ యూపీఎస్ లాంటివి ఉపయోగించాలని సూచిస్తున్నారు. భారీగా ఉరుములు వస్తున్నప్పుడు కుదిరితే ప్లగ్స్ తీసేయడం ఇంకా మంచిదని సలహా ఇస్తున్నారు. అలాంటి సమయంలో ఏసీ, గీజర్, వాషింగ్ మిషన్ వాడకపోవడమే మూడు నాలుగు రోజులకు ఒకసారి క్లీన్ మేలట.

శుభ్రం చేసేటప్పుడు జాగ్రత్తలు తప్పనిసరి : ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్?ను ఎప్పుటికప్పుడు పొడి, మృదువైన క్లాత్?తో శుభ్రం చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. వెంటిలేషన్ భాగాల్లో దుమ్ము, తేమ, పేరుకుపోకుండా చూసుకోవాలని చెబుతున్నారు. వీలైతే ప్రతి మూడు నాలుగు రోజులకు ఒకసారి క్లీన్ చేయాలని అంటున్నారు. ఉపయోగించకుండా ఖాళీగా పెట్టిన కెమెరా, ల్యాప్?టాప్?, ఇతర గ్యాడ్జెట్లను పొడి ప్రదేశంలో ఉంచాలని తెలియజేస్తున్నారు. తేమను తగ్గించడంలో సిలికా జెల్? ప్యాకెట్లు ఉపయోగకరంగా ఉంటాయట.

# సరికొత్త ఓపెనర్స్‌తో బరిలోకి టీమిండియా..?



భారత క్రికెట్ వర్గాల్లో పదిహేనేళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ పేరు ఇప్పుడు మారుమోగుతోంది. జింబాబ్వే టూర్‌లో అదరగొట్టిన ఈ టీనేజ్ సెన్సేషన్‌ను 2027 వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మతో కలిసి ఓపెనర్‌గా బరిలోకి దించాలని మాజీ దిగ్గజం ఫరూఖ్ ఇంజనీర్ సంచలన సూచన చేశారు. చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెంటనే ఈ నిర్ణయం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేయడం ఆసక్తికరంగా మారింది.వన్డే ప్రపంచకప్ 2027 టార్గెట్‌గా టీమిండియా సన్నాహాలు మొదలుపెట్టాల్సిన సమయం వచ్చేసింది. ఈ నేపథ్యంలో ఫరూఖ్ ఇంజనీర్ చేసిన వ్యాఖ్యలు జాతీయ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం భారత వన్డే జట్టులో రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ ఓపెనర్లుగా ఇన్నింగ్స్ ఆరంభిస్తున్నారు. అయితే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ వ్యూహాన్ని మార్చాలని ఆయన సూచించారు. గిల్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్న మాట వాస్తవమే అయినా.. అతడిని నాలుగో స్థానంలో ఆడిస్తే జట్టుకు మరింత మేలు జరుగుతుందన్నది ఫరూఖ్ అభిప్రాయం. గిల్ గాల్లోకి లేపి భారీ షాట్లు ఆడే రకం కాదు.. అతడో పక్కా క్లాస్ ప్లేయర్ కాబట్టి అతనికి మిడిలార్డర్ బాధ్యతలు అప్పగించాలన్నారు.అదే జరిగితే కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి వైభవ్ ఇన్నింగ్స్ ప్రారంభించే అవకాశం ఉంటుంది. మైదానంలో ఈ లెఫ్ట్-రైట్ కాంబినేషన్ అద్భుతంగా వర్కవుట్ అవుతుందని ఆయన విశ్లేషించారు. వైభవ్ లాంటి దూకుడున్న ఆటగాడు పవర్‌ప్లేలో ఫీల్డింగ్ గ్యాప్స్ సునాయాసంగా కనుక్కుని బౌండరీలు బాదగలడు. అతడు ఆరంభంలోనే వేగంగా పరుగులు రాబడితే.. మిగతా బ్యాటర్లు కుదురుకుని భారీ లక్ష్యాలను నిర్దేశించడానికి పుష్కలంగా సమయం దొరుకుతుంది.ఫరూఖ్ సూచించిన కొత్త బ్యాటింగ్ లైనప్ ప్రకారం.. రోహిత్, సూర్యవంశీ ఓపెనింగ్ చేస్తే.. పరుగుల యంత్రం విరాట్ కోహ్లీ తనకిష్టమైన మూడో స్థానంలోనే వస్తాడు. ఆ తర్వాత నాలుగో నంబర్‌లో శుభ్‌మన్ గిల్ వస్తే టీమిండియా బ్యాటింగ్ ఆర్డర్ అత్యంత పటిష్టంగా మారుతుంది. పటిష్టమైన బేస్ ఏర్పడ్డాక మిడిలార్డర్‌లో గిల్ లాంటి సాంకేతిక నైపుణ్యం ఉన్న బ్యాటర్ ఉంటే జట్టుకు తిరుగుండదని ఫరూఖ్ అంచనా వేస్తున్నారు.ఇటీవలే జింబాబ్వేతో ముగిసిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో వైభవ్ ఏ స్థాయిలో చెలరేగాడో అందరం చూశాం. రెండు అద్భుతమైన హాఫ్ సెంచరీలు సాధించి మొత్తం 151 పరుగులు ఖాతాలో వేసుకున్నాడు. ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు సైతం సొంతం చేసుకుని సెలెక్టర్ల దృష్టిని బలంగా ఆకర్షించాడు. ఇలాంటి అద్భుతమైన ఫామ్‌లో ఉన్న కుర్రాడిని వెంటనే వన్డే జట్టులోకి తీసుకోవడానికి ఇదే సరైన తరుణమని మాజీ వికెట్ కీపర్ గట్టిగా చెబుతున్నారు. అతడి వయసు కేవలం 15 ఏళ్లే అయినా.. జాతీయ జట్టు తరపున మ్యాచ్‌లు గెలిపించేంత ఆత్మవిశ్వాసం ఆ కుర్రాడిలో పుష్కలంగా ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు. వన్డేలు, టీ20ల మధ్య పెద్దగా తేడా చూడాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు.వైభవ్ సూర్యవంశీ ఆటతీరుపై ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ.. అతడిని క్రికెట్ దిగ్గజం వివ్ రిచర్డ్స్‌తో పోల్చారు. రిచర్డ్స్ ఏ ఫార్మాట్లో ఆడినా బౌలర్లపై విరుచుకుపడేవాడు.. అచ్చం అలాగే వైభవ్ కూడా ఒక జీనియస్ అని కొనియాడారు. షార్ట్ పిచ్ బంతులు పడితే వాటిని కచ్చితంగా సిక్సర్లుగా మలిచే సత్తా ఈ కుర్రాడి సొంతం. అయితే అతడికి అతిగా కోచింగ్ ఇచ్చి సహజ సిద్ధమైన శైలిని నాశనం చేయొద్దని బీసీసీఐకి సూచించారు. పుస్తకాల్లో ఉన్నట్లు కాకుండా తనదైన శైలిలో ఆడే ఈ కుర్రాడికి పదే పదే సలహాలు ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. తప్పుల నుంచి పాఠాలు నేర్చుకుంటూ తనను తాను మెరుగుపరుచుకునే లక్షణం అతడిలో ఉందని ప్రశంసించారు.

# వైభవ్ సూర్యవంశీపై వీవీఎస్ లక్ష్మణ్ ప్రశంసలు



జింబాబ్వేతో జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో భారత యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ 49 బంతుల్లో 81 పరుగులు చేసి జట్టు ఘనవిజయంలో కీలక పాత్ర పోషించాడు. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను భారత్ గెలుచుకోవడంలో ప్రధాన పాత్ర పోషించిన వైభవ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్?తో పాటు ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డులను కూడా కైవసం చేసుకున్నాడు. మ్యాచ్ ముగిసిన అనంతరం భారత తాత్కాలిక ప్రధాన కోచ్ వివిఎస్ లక్ష్మణ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేవలం 15 సంవత్సరాల వయస్సులోనే వైభవ్ చూపుతున్న ఆత్మవిశ్వాసం, పరిణతి అద్భుతమని కొనియాడిన లక్ష్మణ్, భవిష్యత్తులో అతను మరింత ఎదగడానికి ఓ కీలకమైన సలహా ఇచ్చారు. వైభవ్ సూర్యవంశీలోని ప్రతిభను బీసీసీఐ రెండున్నర సంవత్సరాల క్రితమే గుర్తించిందని లక్ష్మణ్ వెల్లడించారు. 2024 అండర్-19 ప్రపంచ కప్‌కు ముందు విజయవాడలో జరిగిన క్వాడ్రాంగ్యులర్ సిరీస్‌లో ఇండియా-బి తరఫున వైభవ్ అత్యధిక పరుగులు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు. అప్పటి నుంచే అతనికి సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ క్యాంపుల్లో శిక్షణ ఇస్తూ, అండర్-19 ప్రపంచకప్‌లో టాప్ స్కోరర్‌గా నిలిచేలా తీర్చిదిద్దామని తెలిపారు. వైభవ్ ఒక ఆటగాడిగానే కాకుండా వ్యక్తిగతంగా ఎలాంటి ఆలోచనా ధోరణి కలిగి ఉంటాడో మేనేజ్‌మెంట్‌కు పూర్తిగా తెలుసని లక్ష్మణ్ చెప్పారు. గత ఆరు నెలల కాలంలో వైభవ్ వ్యక్తిగతంగా ఎదిగిన తీరు, ఆటపై అతనికి ఉన్న అవగాహన, మెచ్యూరిటీ లెవల్స్ ఆకాశాన్ని తాకాయని లక్ష్మణ్ ప్రశంసించారు. అందుకే అంతర్జాతీయ స్థాయిలో పెద్ద పెద్ద బౌలర్లను ఎదుర్కొంటూ ఒత్తిడి సమయాల్లోనూ రాణించగలుగుతున్నాడని చెప్పారు. అయితే వైభవ్ ఇంకా చాలా మెరుగుపడాల్సిన ఏకైక ప్రధాన అంశం అతని ఓవరాల్ ఫిట్‌నెస్ అని లక్ష్మణ్ స్పష్టం చేశారు. అతను ఇంకా 15 ఏళ్ల చిన్న కుర్రాడేనని, రాబోయే రోజుల్లో తన ఫిట్‌నెస్ స్థాయిలను పెంచుకుంటే క్రికెట్ ప్రపంచంలో తిరుగులేని ప్లేయర్‌గా మారతాడని లక్ష్మణ్ అభిప్రాయపడ్డారు.ఆటలోని ప్రతి విభాగంలోనూ తానను తాను మెరుగుపరుచుకోవాలనే తపన వైభవ్‌లో స్పష్టంగా కనిపిస్తుందని కోచ్ లక్ష్మణ్ కొనియాడారు. మూడో టీ20 మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న సమయంలో దెబ్బ తగిలి గాయపడినప్పటికీ, మైదానాన్ని వదిలి వెళ్లకుండా జట్టు కోసం ఫీల్డింగ్ కొనసాగించాలని వైభవ్ భావించాడని తెలిపారు. కానీ జట్టు ఫిజియో వచ్చి బలవంతంగా అతనిని బయటకు తీసుకువెళ్లారని చెప్పారు. చిన్న వయసులోనే జట్టు విజయం కోసం అతను చూపించిన ఈ అంకితభావం, పట్టుదల నిజంగా అభినందనీయమని లక్ష్మణ్ ప్రశంసించారు.

# ఆకట్టుకోలేకపోయిన బాబర్ ఆజం



వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆట ముగిసేసరికి పాకిస్థాన్ 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన బాబర్ ఆజం 23 పరుగులకు ఔటవ్వగా.. షాన్ మసూద్ 88 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దాదాపు మూడేళ్ల విరామం అనంతరం టెస్ట్ క్రికెట్లో పాక్ కెప్టెన్‌గా తిరిగొచ్చిన బాబర్ ఆజం.. బ్యాటింగ్‌లో అంతగా ఆకట్టుకోలేకపోయాడు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టు రెండో రోజు ఆటలో బాబర్ ఆజం కేవలం 23 పరుగులకే ఔటయ్యాడు. రెండో రోజు ఆట ముగిసే సమయానికి పాకిస్థాన్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 48 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసి.. ఆతిథ్య జట్టు కంటే ఇంకా 112 పరుగుల వెనుకబడి ఉంది.జులై 2023 తర్వాత తొలిసారిగా టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన బాబర్ ఆజం క్రీజులో మంచి ఫామ్ లో కనిపించాడు. బాబర్ ఆజం తన 38 బంతుల ఇన్నింగ్స్‌లో 3 ఫోర్లు కొట్టాడు. కానీ వెస్టిండీస్ పేసర్ జేడెన్ సీల్స్ బౌలింగ్‌లో వికెట్ కీపర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. బాబర్ ఆజం తన చివరి టెస్ట్ సెంచరీని దాదాపు నాలుగేళ్ల క్రితం కరాచీలో న్యూజిలాండ్‌పై సాధించాడు. బాబర్ ఆజం ఇప్పటివరకు 63 టెస్ట్ మ్యాచ్‌లలో 42.49 సగటుతో 4504 పరుగులు సాధించాడు, ఇందులో తొమ్మిది సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. కెమర్ రోచ్ బౌలింగ్‌లో ఓపెనర్ అజాన్ ఒవైస్ డకౌట్ అవ్వడంతో పాకిస్థాన్‌కు పేలవమైన ఆరంభం లభించింది. ఆ తర్వాత మాజీ కెప్టెన్ షాన్ మసూద్, ఇమామ్-ఉల్-హక్(63) రెండో వికెట్‌కు అద్భుతమైన 155 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. షాన్ మసూద్ 137 బంతుల్లో 11 ఫోర్లతో 88 పరుగులు చేసి నాటౌట్‌గా నిలవగా.. అప్పుడే క్రీజులోకి వచ్చిన ఆల్‌రౌండర్ సల్మాన్ అఘా ఇంకా తన ఖాతా తెరవలేదు. అంతకుముందు వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్ 311 పరుగుల వద్ద ముగిసింది. వికెట్ కీపర్ షాయ్ హోప్ (92 పరుగులు), కావెమ్ హాడ్జ్ (84 పరుగులు) జట్టును బలమైన స్కోరుకు చేర్చారు. పాకిస్థాన్ తరఫున ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ అలీ అద్భుతంగా బౌలింగ్ చేసి 50 పరుగులకు 4 వికెట్లు తీయగా.. మహమ్మద్ అబ్బాస్ 63 పరుగులకు 3 వికెట్లు పడగొట్టాడు.




# వెయిట్ లిఫ్టర్ జ్ఞానేశ్వరి యాదవ్‌కు రజతం

కామన్వెల్త్ గేమ్స్‌లో భారత్ ఖాతాలో ఐదో పతకం చేసింది. వెయిట్‌లిఫ్టర్ జ్ఞానేశ్వరి యాదవ్ సిల్వర్ మెడల్ సాధించింది. సోమవారం జరిగిన మహిళల 53 కేజీల విభాగం వెయిట్‌లిఫ్టింగ్‌లో రెండో స్థానంలో నిలిచిన జ్ఞానేశ్వరికి రజతం దక్కింది. ఈ పోటీలో తొలి స్థానంలో నిలిచిన ఒనోమి ఒమోలోల (నైజీరియా) గోల్డ్ ముద్దాడగా, రెబెక (కెనడా)కు కాంస్యం దక్కింది. ఈ పోటీలో జ్ఞానేశ్వరీ అద్భుత పోరాట పటిమ కనబర్చింది. అయితే కేవలం 7 పాయింట్ల తేడాతో ఆమె స్వర్ణం మిస్ అయ్యింది. స్నాచ్‌లో తొలి రెండు ప్రయత్నాల్లో 82, 85 కేజీల బరువు ఎత్తిని యాదవ్ మూడో ప్రయత్నంలో సక్సెస్‌ఫుల్‌గా 88 కేజీలు ఎత్తింది. ఇక క్లీన్ అండ్ జెర్క్‌లో తొలి రెండుసార్లు 103, 105 కేజీలు ఎత్తగా, చివరి ప్రయత్నంలో 111 కేజీలు బరువుతో సత్తా చాటింది. దీంతో మొత్తం 199 కేజీలతో జ్ఞానేశ్వరి రెండో స్థానంలో నిలిచింది. ఇదే పోటీలో నైజీరియా వెయిట్ లిఫ్టర్ ఒనమి ఒనోమోల స్నాచ్‌లో ఏకంగా 93 కేజీలు ఎత్తింది. ఇక ఇక క్లీన్ అండ్ జెర్క్‌లోనూ సత్తా చాటుతూ 113 కేజీలు ఎత్తింది. మొత్తం స్కోర్ 206 కేజీలు నమోదు చేసిన ఒనోమోల గోల్డ్ మెడల్ పట్టేసింది.

# రాజా ముత్తుపాండికి రజతం




కామన్వెల్త్ గేమ్స్-2026లో భారత వెయిట్‌లిఫ్టర్లు తమ సత్తా చాటుతున్నారు. ఆదివారం జరిగిన పురుషుల 65 కేజీల విభాగంలో భారత వెయిట్‌లిఫ్టర్ రాజా ముత్తుపాండి రజత పతకం సాధించాడు. స్నాచ్, క్లీన్ అండ్ జర్క్ విభాగాల్లో కలిపి 286 కేజీలు ఎత్తి రెండో స్థానంలో నిలిచాడు. దీంతో గ్లాస్గోలో భారత్‌కు ఆ రోజే వెయిట్‌లిఫ్టింగ్‌లో మూడో పతకం లభించింది. తమిళనాడుకు చెందిన 26 ఏళ్ల రాజా ముత్తుపాండి స్నాచ్‌లో 126 కేజీలు, క్లీన్ అండ్ జర్క్‌లో 160 కేజీలు విజయవంతంగా ఎత్తాడు. రెండు విభాగాల్లో కలిపి 286 కేజీల మొత్తం బరువుతో రజత పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. విభాగంలో మలేషియాకు చెందిన అజ్నిల్ బిన్ బిడిన్ మహ్మద్ మొత్తం 299 కేజీలు ఎత్తి కామన్వెల్త్ గేమ్స్ రికార్డుతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు. వరుసగా మూడోసారి కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణాన్ని గెలుచుకున్న ఘనత కూడా అతని ఖాతాలో చేరింది. రాజా ముత్తుపాండి విజయానికి వెనక సుదీర్ఘ పోరాటం ఉంది. 2019లో మోచేతి లిగమెంట్‌కు తీవ్రమైన గాయం కావడంతో అతని కెరీర్ సంక్షోభంలో పడింది. అనంతరం కరోనా మహమ్మారి కారణంగా పునరావాస ప్రక్రియ కూడా దెబ్బతింది. అంతేకాకుండా కొత్త బరువు విభాగాలకు మార్పు, భారత స్టార్ వెయిట్‌లిఫ్టర్ జెరెమీ లాల్‌రిన్నుంగా ఎదుగుదలతో 2022 బర్మింగ్‌హామ్ కామన్వెల్త్ గేమ్స్‌కు ఎంపిక కాలేకపోయాడు. అయితే 65 కేజీల విభాగం ప్రవేశపెట్టిన తర్వాత మళ్లీ జాతీయ జట్టులో చోటు సంపాదించాడు. 2025 ప్రపంచ వెయిట్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనగా 299 కేజీలు ఎత్తి తొమ్మిదో స్థానంలో నిలవడం అతనికి ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. ఇప్పుడు అదే జోరును కొనసాగిస్తూ కామన్వెల్త్ గేమ్స్‌లో రజత పతకాన్ని గెలుచుకున్నాడు. ఈ విజయాన్ని తల్లిదండ్రులు, కోచ్ విజయ్ శర్మకు అంకితం చేస్తానని రాజా ముత్తుపాండి తెలిపాడు. అయితే స్వర్ణ పతకాన్ని అందుకోలేకపోవడం తనకు నిరాశ కలిగించిందని తెలిపాడు. కోచ్ తనపై పూర్తి విశ్వాసం ఉంచారని, కానీ ఆశించిన స్థాయిలో ప్రదర్శన ఇవ్వలేకపోయానని అన్నాడు. అయితే ఈ పోటీ నుంచి నేర్చుకున్న పాఠాలతో మరింత కష్టపడి శిక్షణ తీసుకుని భవిష్యత్తులో స్వర్ణం సాధించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశాడు. ఆదివారం భారత పతకాల ఖాతాలో చేరిన మూడు పతకాలు కూడా వెయిట్‌లిఫ్టింగ్ నుంచే రావడం విశేషం. అంతకుముందు మహిళల 48 కేజీల విభాగంలో ఒలింపిక్ రజత పతక విజేత మీరాబాయి చాను వరుసగా మూడోసారి కామన్వెల్త్ గేమ్స్ స్వర్ణ పతకాన్ని గెలుచుకుంది. అలాగే పురుషుల 60 కేజీల విభాగంలో చనాంబం రిషికాంతా సింగ్ రజత పతకం సాధించి భారత్‌కు మరో విజయాన్ని అందించాడు. దీంతో వెయిట్‌లిఫ్టింగ్ మరోసారి భారత పతకాల వేటలో కీలక పాత్ర పోషించింది.మరోవైపు బాక్సింగ్‌లో భారత్‌కు తొలి నిరాశ ఎదురైంది. పురుషుల విభాగంలో పోటీపడిన ఆదిత్య ప్రతాప్ యాదవ్ ప్రీక్వార్టర్ ఫైనల్లో ఉగాండాకు చెందిన నుహు బట్టే చేతిలో 3-2 తేడాతో ఓడిపోయాడు. దీంతో గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్‌లో భారత బాక్సింగ్ జట్టుకు తొలి ఓటమి నమోదైంది.




# ఇషా సింగ్ పసిడి గురి

● మను భాకర్‌కు కాంస్య పతకం

● ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్

హాంగ్జౌ (చైనా) : భారత స్టార్ షూటర్, తెలంగాణ అమ్మాయి ఇషా సింగ్ మరోసారి పసిడి గురితో మెరిసింది. చైనాలోని హాంగ్జౌలో జరుగుతున్న ఐఎస్ఎస్ఎఫ్ షూటింగ్ ప్రపంచకప్‌లో ఇషా సింగ్ బంగారు పతకం సాధించింది. ఇటీవల మ్యూనిచ్‌లో జరిగిన ప్రపంచకప్‌లో వరల్డ్ రికార్డు నెలకొల్పిన ఇషా సింగ్ అదే జోరులో మరో స్వర్ణం ఖాతాలో వేసుకుంది. సోమవారం జరిగిన మహిళల 25మీటర్ల పిస్టల్ విభాగంలో ఇషా సింగ్ 40 హిట్స్‌తో అగ్రస్థానంలో నిలిచింది. చైనా షూటర్ జాంగ్ 37 హిట్స్‌తో రెండో స్థానంలో నిలువగా.. డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ మను భాకర్ 28 హిట్స్‌తో కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. ఒకే ఈవెంట్‌లో రెండు పతకాలు రావటంతో హాంగ్జౌ ప్రపంచకప్‌లో భారత్ పతకాల సంఖ్య 3కు చేరుకుంది. భారత్ ఓ పసిడి, ఓ రజతం సహా కాంస్య పతకం దక్కించుకుంది.



# సెప్టెంబర్‌లో మహేంద్రగిరి వారాహి


సుమంత్ హీరోగా సంతోష్ జాగర్లమూడి ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'మహేంద్రగిరి వారాహి' సోషియో ఫాంటసీ చిత్రాన్ని సెప్టెంబర్ 11న విడుదల చేయనున్నట్లు టీమ్ వెల్లడించింది. ఈ సినిమా కోసం రెండున్నరేళ్లు చర్చలు జరిగినట్లు సుమంత్ తెలిపారు. మధ్యలో ఈ సినిమా సందిగ్ధంలో పడిందని గుర్తుచేసుకున్నారు. ఇందులో ట్విస్ట్‌లు చాలా ఉన్నాయని తెలిపారు. ఓ స్టార్ హీరో దాదాపు 20 నిమిషాలు కనిపిస్తారని నిర్మాత మధు వెల్లడించారు. కథ నచ్చడంతో వెంటనే ఓకే చేశారు. వారాహి అమ్మవారిగా నటించారా లేదా.. మరేదైనా పాత్రలో కనిపిస్తారా అనేది స్క్రీన్‌పై చూసి తెలుసుకోవాలి. సంతోష్‌కు ఆధ్యాత్మికత, చరిత్ర గురించి చాలా విషయాలు తెలుసు. మొదట అనుకున్న కథలో కొన్ని మార్పులు చేసి దీన్ని రూపొందించాం. ఇందులో నటించడం చాలా ఆసక్తిగా అనిపిస్తోంది.

# ఆదర్శకుటుంబంలో చిట్టిబాబు గ్లింప్స్ విడుదల

టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్, స్టార్ డైరెక్టర్ త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్నచిత్రం 'ఆదర్శ కుటుంబం' వెంకీ 77వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను గాంధీ జయంతి సందర్భంగా, అక్టోబర్ 2వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారని తెలిసిందే. ప్రతి కుటుంబం గుర్తుపెట్టుకోవాల్సిన తేదీ.. అక్టోబర్ 2న ఆదర్శ కుటుంబం తలుపులు తెరుచుకోబోతున్నాయి..అంటూ మేకర్స్ హైప్ పెంచేస్తున్నారు. తాజాగా ప్రమోషన్స్‌లో భాగంగా వెంకీ పోషిస్తున్న చిట్టిబాబు పాత్ర గ్లింప్స్‌ను షేర్ చేశారు. కిచెన్‌లో ఏసీనా.. నాన్న నువ్వు వంట చేసేటప్పుడు హ్యాపీగా ఏసీ వేసుకుని చేసుకోవచ్చు. అవును నేను మ్యాన్ ఆఫ్ ది హౌస్. వాషింగ్ మెషిన్ కూడా ఉంది.. నీకు పని బాగా తగ్గిపోయినట్టేనని శ్రీనిధి శెట్టి అంటున్న డైలాగ్స్‌తో షురూ అయింది గ్లింప్స్. చిట్టిగారు అని రఘుబాబు అంటుంటే అస్తమానం తలతిప్పకండి బుజ్జిగారు మెడ పట్టేస్తుంది.. నాకు ఎవరేం పని చేసినా నచ్చదు. అందుకే అన్నీ నేనే చూసుకుంటానంటున్నాడు వెంకీ.. ఆదర్శ కుటుంబం అంటూ నారా రోహిత్ డైలాగ్స్‌తో ఎండ్ అయింది గ్లింప్స్. మొత్తానికి చిట్టిబాబుగా వెంకీ అండ్ ఫ్యామిలీ పక్కా వినోదాన్నిఅందించబోతుందని తాజా గ్లింప్స్ చెప్పకనే చెబుతోంది. ఈ చిత్రంలో కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై సూర్యదేవర రాధాకృష్ణ (చినబాబు), వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ మూవీకి స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. వెంకటేష్, త్రివిక్రమ్ కాంబోలో వస్తున్న మొదటి ఫుల్ లెంగ్త్ సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి.

--------




# త్వరలోనే రాకా షూటింగ్‌లోకి అల్లు అర్జున్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్,స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్ఠాత్మక పాన్-ఇండియా చిత్రం రాకా పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. కొత్త షూటింగ్ షెడ్యూల్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త సినీ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. తాజా సమాచారం ప్రకారం, చిత్రబృందం త్వరలో ప్రారంభం కానున్న కొత్త షెడ్యూల్‌లో అల్లు అర్జున్ ఇంట్రడక్షన్ సీన్ చిత్రీకరించనుంది. ఈ సీన్‌ను సినిమాకే హైలైట్‌గా నిలిచేలా అత్యంత భారీ స్థాయిలో ఎ÷-లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ఎపిసోడ్ కోసం ప్రత్యేకంగా భారీ సెట్‌ను నిర్మించినట్లు సమాచారం. అట్లీ మార్క్ స్టైలిష్ విజువల్స్, హై వోల్టేజ్ యాక్షన్‌తో బన్నీ ఎంట్రీ ప్రేక్షకులకు గూస్‌బంప్స్ ఇచ్చేలా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ ఇప్పటివరకు కనిపించని వైల్డ్ అండ్ రగ్గడ్ లుక్లో కనిపించనున్నారని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యంగా ఇంట్రడక్షన్ సీన్‌లో ఆయన మేకోవర్, బాడీ లాంగ్వేజ్, యాక్షన్ స్టైల్ అభిమానులను ఆశ్చర్యపరిచేలా ఉంటాయని సమాచారం. 'పుష్ప' తర్వాత మరోసారి పూర్తిగా భిన్నమైన పాత్రలో బన్నీ కనిపించనున్న నేపథ్యంలో ఈ సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. 'రాకా'లో హీరోయిన్‌గా బాలీవుడ్ స్టార్ దీపికా పదుకొణె నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆమెతో పాటు మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్ కూడా కీలక పాత్రల్లో కనిపించనున్నారని ప్రచారం జరుగుతోంది. ముగ్గురు స్టార్ హీరోయిన్లు ఒకే సినిమాలో భాగం కావడం ఈ ప్రాజెక్ట్‌కు మరో ప్రత్యేక ఆకర్షణగా మారింది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, 'రాకా' కథ మాఫియా ప్రపంచం చుట్టూ తిరుగుతుందని తెలుస్తోంది. ఓ శక్తివంతమైన డాన్ జీవితాన్ని కేంద్రంగా చేసుకుని యాక్షన్, ఎమోషన్స్, థ్రిల్లింగ్ మలుపులతో కథ సాగనున్నట్లు ప్రచారం జరుగుతోంది. అట్లీ తన గత చిత్రాల మాదిరిగానే కమర్షియల్ ఎలిమెంట్స్‌తో పాటు భారీ విజువల్ ట్రీట్‌ను అందించేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం.


# పొలిమేర-3 లో అర్జున్



టాలీవుడ్‌లో హారర్, మిస్టరీ థ్రిల్లర్ జానర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న 'పొలిమేర' ఫ్రాంచైజీ ఇప్పుడు మూడో భాగంతో ప్రేక్షకుల ముందుకు రానుంది. మొదటి భాగం ఓటీటీలో సంచలన విజయాన్ని నమోదు చేయగా, రెండో భాగం థియేటర్లలో భారీ వసూళ్లు సాధించి ఈ ఫ్రాంచైజీని మరో స్థాయికి తీసుకెళ్లింది. ఇప్పుడు 'పొలిమేర 3' పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్న వేళ, చిత్రబృందం ప్రకటించిన తాజా అప్‌డేట్ సినిమాపై మరింత ఆసక్తిని పెంచుతోంది. మూడో భాగంలో సీనియర్ నటుడు, 'యాక్షన్ కింగ్' అర్జున్ సర్జా కీలక పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రత్యేక ప్రమోషనల్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అర్జున్ ఎంట్రీతో 'పొలిమేర 3' కథ మరింత విస్తృతంగా, భారీ స్థాయిలో ఉండబోతుందనే సంకేతాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. హారర్, మిస్టరీతో పాటు యాక్షన్ అంశాలు కూడా ఈసారి మరింత బలంగా ఉండనున్నాయనే చర్చ సాగుతోంది. దర్శకుడు అనిల్ విశ్వనాథ్ తెరకెక్కించిన 'మా ఊరి పొలిమేర' ఎలాంటి అంచనాలు లేకుండా నేరుగా ఓటీటీలో విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. గ్రామీణ నేపథ్యంలో మంత్రతంత్రాలు, చేతబడులు, మూఢనమ్మకాల చుట్టూ తిరిగే కథ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చింది. ఈ సినిమాతో హాస్యనటుడు సత్యం రాజేష్ పూర్తి స్థాయి హీరోగా, నటుడిగా ప్రశంసలు అందుకున్నారు. ఆయన నటన, కథలోని ట్విస్టులు, థ్రిల్లింగ్ అంశాలు సినిమాను ప్రత్యేకంగా నిలబెట్టాయి. మొదటి భాగం విజయంతో ఉత్సాహంగా రెండో భాగాన్ని థియేటర్ల కోసం భారీ స్థాయిలో రూపొందించారు. 'పొలిమేర 2' విడుదల తర్వాత ప్రేక్షకుల నుంచి అద్భుత స్పందన లభించింది. మిస్టరీ, హారర్, భావోద్వేగాల మేళవింపుతో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించి నిర్మాతలకు లాభాలను తెచ్చిపెట్టింది.ఇప్పుడు మూడో భాగం గత రెండు చిత్రాల కంటే మరింత భారీ స్థాయిలో రూపొందుతున్నట్లు తెలుస్తోంది. ఇటీవల విడుదలైన 'బ్లాస్ట్' చిత్రంతో అర్జున్ సర్జా మరోసారి తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# లావణ్యపై బాడీ షేమింగ్..

## అండగా నిలిచిన మెగా ఫ్యాన్స్



మెగా కుటుంబ కోడలు, నటి లావణ్య త్రిపాఠి తాజాగా బాడీ షేమింగ్‌కు గురయ్యారు. ప్రసవం అనంతరం ఆమె శరీర ఆకృతిలో వచ్చిన మార్పులపై సోషల్ మీడియా వేదికగా కొందరు నెటిజన్లు ప్రతికూల వ్యాఖ్యలు చేయడంతో మెగా అభిమానులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఈ ట్రోల్స్‌ను గట్టిగా తిప్పికొడుతూ లావణ్యకు పెద్ద ఎత్తున మద్దతు తెలుపుతున్నారు.ఇటీవల ఓ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హాజరైన లావణ్య, మునుపటి కంటే కాస్త బొద్దుగా కనిపించారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు వెలుగులోకి రావడంతో కొందరు నెటిజన్లు ఆమెను లక్ష్యంగా చేసుకుని 'లావుగా అయ్యారు', 'ఆంటీలా కనిపిస్తున్నారు' అంటూ అనుచితంగా వ్యాఖ్యానించారు.
మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌ను వివాహం చేసుకున్న లావణ్య, 2025 సెప్టెంబర్‌లో మగబిడ్డ (వాయువ్ తేజ్)కు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. అప్పటి నుండి ఆమె సినిమాలకు దూరంగా ఉంటూ తన సమయాన్ని పూర్తిగా మాతృత్వానికే కేటాయిస్తున్నారు. సాధారణంగా ప్రసవం తర్వాత హార్మోన్ల మార్పుల కారణంగా మహిళల శరీర బరువు పెరగడం అత్యంత సహజమైన విషయం.ఈ నేపథ్యంలో, ఒక నూతన తల్లిపై ఇటువంటి విమర్శలు చేయడం శోచనీయమని మెగా అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ప్రసవానంతరం మహిళల శరీరంలో మార్పులు రావడం సహజం. గతంలో ఐశ్వర్య రాయ్, కాజల్ అగర్వాల్ వంటి అగ్ర కథానాయికలు కూడా ఇటువంటి పరిస్థితులను ఎదుర్కొన్నారు. సెలబ్రిటీలైనా, సామాన్యులైనా ప్రసవం తర్వాత తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడానికి కొంత సమయం పడుతుంది. ఈ బాడీ షేమింగ్ సంస్కృతికి స్వస్తి పలకాలి" అంటూ వారు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం లావణ్యకు మద్దతుగా మెగా అభిమానులు చేస్తున్న పోస్టులు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉన్నాయి.



# 'ఇండియన్ ఐడల్ 16' విన్నర్ జ్యోతిర్మయి నాయక్..!

ప్రముఖ సింగింగ్ రియాలిటీ షో 'ఇండియన్ ఐడల్ సీజన్ 16' విజేతగా ఒడిశాకు చెందిన జ్యోతిర్మయి నాయక్ నిలిచారు. నిన్న అట్టహాసంగా జరిగిన గ్రాండ్ ఫినాలేలో ఆమె ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ విజయంతో ఆమె రూ. 20 లక్షల నగదు బహుమతిని కూడా గెలుచుకున్నారు. ఫైనల్‌లో తనిష్క్ శుక్లా, అన్షికా చోంకర్, మన్‌రాజ్ వీర్ సింగ్, మైన్స్కమ్ బోసు, సుహైల్ సూఫీలతో పోటీపడి జ్యోతిర్మయి విజేతగా అవతరించారు. ఇండియన్ ఐడల్ చరిత్రలో ఒడిశా నుంచి టైటిల్ గెలుచుకున్న తొలి కంటెస్టెంట్‌గా ఆమె రికార్డు సృష్టించి, తన రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు.

**విజేత ప్రస్థానం..**

ఒడిశాలోని భువనేశ్వర్‌కు చెందిన 25 ఏళ్ల జ్యోతిర్మయి నాయక్, ఇండియన్ ఐడల్ ద్వారా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందకముందే ఒడిశా ప్రాంతీయ సంగీత పరిశ్రమలో సుపరిచితురాలు. ఆమె ఒక గాయని మాత్రమే కాదు, శిక్షణ పొందిన మ్యూజిక్ థెరపిస్ట్ కూడా. సంగీతం ద్వారా మానసిక, భావోద్వేగ సమస్యలకు చికిత్స అందించడంలో ఆమెకు నైపుణ్యం ఉంది. 'ఎపిక్ ఆరా లైఫ్' అనే ఎంటర్‌టైన్‌మెంట్ వెబ్‌సైట్ కథనం ప్రకారం.. రూర్కెలాలో జన్మించిన జ్యోతిర్మయి తల్లిదండ్రులు చక్రధర్ నాయక్, గౌరీ నాయక్. సంగీతంపై మక్కువ ఉన్న ఆమె తండ్రి, ఆమెను వృత్తిపరంగా ఈ రంగంలో ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించారు.'డెక్కన్ క్రానికల్'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జ్యోతిర్మయి తన సంగీత ప్రయాణం గురించి పంచుకున్నారు. మూడో తరగతిలో ఉన్నప్పుడే రూర్కెలాలో బుద్ధ ప్రసాద్ రావు వద్ద హిందూస్థానీ శాస్త్రీయ సంగీతం నేర్చుకోవడం ప్రారంభించినట్లు తెలిపారు. భువనేశ్వర్ వెళ్లాక తన ప్రస్తుత గురువు బాలకృష్ణ భైరా వద్ద శిక్షణ కొనసాగించారు. అదే సమయంలో గురు శారదా ప్రసన్న సాహు వద్ద బాలీవుడ్ పాటలపై ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. "ఆయన 2023లో మరణించినా, ఆయన బోధనలు నన్ను నడిపిస్తూనే ఉన్నాయి. పాటను ఎలా పాడాలో కాదు, భావాలను ఎలా అందంగా పలికించాలో ఆయన నేర్పించారు" అని జ్యోతిర్మయి గుర్తుచేసుకున్నారు.జ్యోతిర్మయి భువనేశ్వర్‌లోని కీట్ యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్‌లో బీటెక్ పూర్తి చేశారు. ఆ తర్వాత చెన్నై స్కూల్ ఆఫ్ మ్యూజిక్ థెరపీ నుంచి సర్టిఫికేషన్ పొందారు. భవిష్యత్తులో అలియా భట్, దీపికా పదుకొణెలకు ప్లేబ్యాక్ సింగర్‌గా పాడాలనేది తన కల అని ఆమె తెలిపారు. "ఇండియన్ ఐడల్ గెలవడం ఒక కల నిజమైనట్లుగా ఉంది" అని తన ఆనందాన్ని పంచుకున్నారు.



# సూపర్ స్టార్ మనవడి ధీమా..

## నటుడిగానే నా ప్రయాణం అంటున్న జై కృష్ణ

సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేశ్ బాబు సోదరుడు రమేశ్ బాబు తనయుడు జై కృష్ణ ఘట్టమనేని కథానాయకుడిగా చిత్ర పరిశ్రమకు పరిచయం అవుతున్నారు. నటుడిగా తనను తాను నిరూపించుకుని, ఇండస్ట్రీలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకోవడమే తన లక్ష్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జై కృష్ణ హీరోగా నటిస్తున్న తొలి చిత్రం 'శ్రీనివాస మంగాపురం' విడుదల కానున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో రాషా తడానీ కథానాయికగా నటిస్తున్నారు. వైజయంతీ మూవీస్ అధినేత అశ్వినీదత్ సమర్పణలో పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సీనియర్ నటుడు మోహన్ బాబు ఈ సినిమాలో ఒక శక్తివంతమైన పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం జులై 30న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.ఈ సందర్భంగా జై కృష్ణ మాట్లాడుతూ, "దర్శకుడు అజయ్ గారు తీర్చిదిద్దిన పాత్రలు, భావోద్వేగాలు చాలా సహజంగా ఉన్నాయి. ఈ సినిమా ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని నమ్ముతున్నాను. నటుడిగా నా ప్రతిభను చాటుకోవడానికి ఇది ఒక చక్కని కథ. మంచి సినిమాలు చేసే నటుడిగా గుర్తింపు తెచ్చుకోవాలన్నదే నా తపన," అని పేర్కొన్నారు.దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ, "మహేశ్ బాబు గారి తరహాలోనే జై కృష్ణ కూడా ఇండస్ట్రీలో సుదీర్ఘ కాలం నిలిచిపోయే కథానాయకుడు అవుతాడు. సినిమా నేను అనుకున్న దానికంటే చాలా బాగా వచ్చింది," అని ధీమా వ్యక్తం చేశారు. నటుడు నరేశ్ విజయకృష్ణ మాట్లాడుతూ, కృష్ణ గారి వారసత్వాన్ని జై కృష్ణ ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకెళ్తున్నాడని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నటులు బ్రహ్మాజీ, వడ్లమాని శ్రీనివాస్, సినిమాటోగ్రాఫర్ జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

"MANA VISHWAM" vide PRGI Registration No. "TGTEL/26/A4450" Printed by SRI VENKATESWARA PRINTING SOLUTIONS, Published by Nameendla Pramod on behalf of Nameendla Pramod, printed at 11-1/B/42, BPM GREEN LANDS COLONY, PRVATHAPUR, MEDIPALLY MANDAL AND DIVISION, GHMC, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500098 and published at H No 2-96, Geesugonda, Gorrekunta editor Nameendla Pramod. Gmail- manavishwamtelugudaily@gmail.com, Cell- 6305638569